RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 25.04.2024 | సంపుటి : 10 సంచిక : 286 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కరీంనగర్‌కు వెలిచాల.. హైదరాబాద్‌కు సమీర్.. ఖమ్మంకు రఘురాంరెడ్డి

- ఎట్టకేలకు పెండింగ్ ఎంపీ అభ్యర్థుల్ని ప్రకటించిన కాంగ్రెస్
- ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో తీన్మార్ మల్లన్న

న్యూఢిల్లీ(జనంసాక్షి):రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూడు లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఖమ్మం అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిగా రాజేందర్ రావు, హైదరాబాద్ అభ్యర్థిగా మహమ్మద్ సమీర్‌లను ప్రకటించింది. ఈమేరకు ఏఐసీసీ తుదిజాబితాను ప్రకటించింది. మరోవైపు త్వరలో జరగబోయే

మిగతా 2లో..

సవాల్..

పంద్రాగస్టుకు రుణమాఫీ చేస్తే..

రాజీనామాకు సిద్ధం

సంగారెడ్డిప్రతినిధి(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయమని.. ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హరీష్ రావు సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు

మిగతా 2లో..

ప్రతిసవాల్..

అయితే కాచుకో..

లేఖతో సిద్ధంగా ఉండు: రేవంత్

వరంగల్‌బ్యూరో(జనంసాక్షి): మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. 'రైతు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావు రాజీనామా చేస్తామం టున్నారు.ఆగస్టు 15లోపు రూ.2లక్షలు రుణమాఫీ చేసి తీరుతాం. హరీశ్‌రావు రాజీనామా పత్రం జేబులో పెట్టు కోవాలి. కేసీఆర్ మాదిరిగా హరీశ్‌రావు మాట తప్పు వద్దు" అని సూచించారు.రుణమాఫీ అం శంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు

మిగతా 2లో..

హైదరాబాద్‌కు వరదలొస్తే కానరాని కిషన్‌రెడ్డి

- ఆయన గెలిచినా చేసేదేమీ లేదు
- దానం విజయం ఖాయం..కేంద్రమంత్రి పదవీ ఖాయం
- కేసీఆర్‌ను నమ్మితే పద్మారావు మునిగినట్టే
- సికింద్రాబాద్ ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

అసెంబ్లీకి డుమ్మా కొట్టి.. టీవీల్లో ప్రగల్భాలా!

దమ్ముంటే కాళేశ్వరంపై చర్చకు రా.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

- తెలంగాణను ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఘనుడు ఆయన
- రైతుల ఉసురు పోసుకున్న ప్రధాని మోడీ
- వారిద్దరూ ఇద్దరూ తోడుదొంగలే..
- ప్రధాని హర్యానా రైతులు యుద్ధం ప్రకటించారు
- వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు
- అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తాం
- కడియం కావ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హన్మకొండ/వరంగల్‌బ్యూరో(జనంసాక్షి): మెదడు కరిగించి కాళేశ్వరం కట్టామని కేసీఆర్ చెబుతున్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టారు. మేడిగడ్డ మేడిపండు అయింది.. సుందిళ్ల సున్న అయింది. అన్నారం ఆకాశంలో కలిసింది. కాంగ్రెస్, భారాస కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో చూడాలి. కేసీఆర్‌ను సూటిగా అడుగుతున్నా.. కాళేశ్వరం రండి చూద్దాం. అక్కడే కూర్చొని నిపుణులతో చర్చిద్దాం. కేసీఆర్‌కు దమ్మూ ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం రావాలి. ఆ పార్టీకి ఎక్కడా డిపాజిట్లు వచ్చే పరిస్థితులు లేవు.అసెంబ్లీకి రాని కేసీఆర్... టీవీ స్టూడియోల్లో గంటలపాటు కూర్చొనిప్రగల్భాలు

మిగతా 2లో..

కాళేశ్వరంపై విచారణ షురూ..

- కేసీఆర్ వల్లే ఇరిగేషన్ రంగం నాశనమైంది
- ఆయన తప్పుడు నిర్ణయంతో నల్గొండకు తీవ్ర నష్టం
- కేసీఆర్ చేతగానితనం వల్లే మేడిగడ్డ ధ్వంసం
- బీఆర్ఎస్ అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తోంది
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండిపాటు

హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం పై విచారణ మొదలైందని.. తర్వలోనే దోషులు జైలుకు వెళ్లడం ఖాయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తప్పుడు నిర్ణయంతో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం జరిగింద న్నారు మంగళవారం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమా రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని.. అబద్ధాలతో గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏప్రిల్ 24వ తేదీ బుధవారం ఆయన మీడియాతో

మిగతా 9లో..

పోరు ఆగదు

హామీలకు పంగనామాలు ● అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

- కరెంట్, నీళ్లు ఇవ్వలేని దుస్థితి ● బీఆర్ఎస్ హయాంలో కరెంట్ కష్టాలు లేవు
- మిగులు విద్యుత్ ఘనత మాది ● రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో?
- బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తేనే కొట్లాడగలుగుతాం ● ఎన్నికల ప్రచారంలో పార్టీ అధినేత కేసీఆర్

నల్లగొండబ్యూరో(జనంసాక్షి): ఆరు గ్యారంటీలకు పంగానామం పెట్టిన కాంగ్రెస్ సర్కార్, లోక్‌సభ ఎన్నికల వేళ మరోసారి మోసం చేసేందుకు వస్తోందని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ విమర్శించారు. తనను తిట్టడమే పనిగా పెట్టుకున్న సీఎం, తనని జైల్లో వేస్తామంటున్నారని దేనికి భయపడేది లేదన్నారు. గులాబీ ఎంపీల్ని గెలిపిస్తే, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి హామీలు అమలయ్యేలా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింద న్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని ఓ మంత్రి

మిగతా 2లో..

కరీంనగర్‌లో మరో కార్పొరేటర్‌పై కేసు

- అధికారులు సహా మొత్తం 12మందిపై కేసు నమోదు
- నలుగురి రిమాండ్
- రేకుర్తిలో నకిలీ ధ్రువపత్రాలతో ఇంటిస్థలం కాజేసేందుకు యత్నం
- విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీ

11లో

ఈసీ పనితీరును నిర్దేశించలేం

ఎన్నికల ప్రక్రియను మేం నియంత్రించలేం

'వీవీప్యాట్' కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

తీర్పు రిజర్వు చేసిన ధర్మాసనం

హైదరాబాద్(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో ఆయన పర్యటించనున్నట్లు భాజపా వర్గాలు తెలిపాయి.30న అందోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభకు ప్రధాని హాజరు కానున్నారు. అదే రోజు సాయంత్రం శేరిలింగంపల్లిలో ఐటీ ఉద్యోగులతో

మిగతా 2లో..

మోదీ తెలంగాణ పర్యటన ఖరారు

ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో పర్యటన

అందోల్,వరంగల్, భువనగిరి, నల్గొండ,నారాయణపేట, వికారాబాద్ సభలకు హాజరు

నేడు తెలంగాణకు అమిత్ షా రాక

సిద్దిపేటలో ప్రచారం 2లో..

భారాసకు డిపాజిట్లు

గల్లంతు చేస్తాం

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ గెలవాలి

- ఎన్నికల ప్రచారంలో మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డిలు పిలుపు
- భారాస 2 ఎంపీ సీట్లు గెలిచినా మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- కేసీఆర్‌కు కొమటిరెడ్డి సవాల్

నల్గొండ(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఉండదన్నారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

పరీక్షల్లో మళ్లీ బాలికలదే పైచేయి

ఫస్టియర్‌లో 60.01, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత

మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలోఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి

మిగతా 2లో..

దేశ సంపదను మిత్రులకు పంచుతూ

మాపై నిందలా!

మీ స్నేహితులకు రూ.16 లక్షల కోట్ల రుణాల మాఫీ ఏమంటారు?

ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే

మా ప్రభుత్వ తొలి సతకం దీనిపైనే:రాహుల్

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో 'దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక సర్వే' హామీ రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ'

మిగతా 2లో..

సుప్రీం దెబ్బతో దిగొచ్చిన పతంజలి

క్షమాపణలు కోరుతూ భారీ ప్రకటనలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): పతంజలి ప్రకటనల వివాదంలో సుప్రీం ఆదేశాలతో దిగివచ్చింది. భారీ ప్రకటనను ఇచ్చి క్షమాపణలు కోరింది. ఎన్నిసార్లు మందలించినా తీరు

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25.04.2024

అసెంబ్లీకి దుమ్మా కొట్టి.. టీవీల్లో ప్రగల్భాలా..!

పంద్రాగస్టుకు రుణమాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధం

అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం (ఎల్లుండి) అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. కాగా రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు.మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హామీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హామీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగుబోతు అప్పుల సంసారంలాగా రూ.3,900 కోట్ల లోటు బ్జడెట్‌ను తనకు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పగించారని, బాధ్యతగా వ్యవహరిస్తూ నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల కిస్తీలు, మిత్తి చెల్లించానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి రూ.1369 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని వివరించారు. రూ.500లకు సిలిండర్ పథకం కింద రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరుస్తున్నామని, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పథకం కింద 44 లక్షల ఇళ్లలో వెలుగులు నింపుతున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయకపోతే తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 22,500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు.రైతుల రుణాల వసూళ్ల కోసం డీసీసీబీ తదితర బ్యాంకులు రైతులపై ఒత్తిడి తెస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఏ అధికారి ఒత్తిడి చేసినా ప్రభుత్వం సీరియ్‌సగా పరిగణిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అసలు, మిత్తి నయా పైసలతో సహా చెల్లించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రూ.500 బోన్‌సగా ఇచ్చి మరీ ప్రతీ గింజను కొంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

అయితే కాచుకో..

భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఉదయం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. 'సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నా. ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. శుక్రవారం అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తా. సీఎం రేవంత్ కూడా అక్కడికి వచ్చి ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలి. హామీని నిలబెట్టుకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికలోనూ పోటీ చేయను. మాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా?" అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై వరంగల్ సభలో సీఎం స్పందించారు.

దేశ సంపదను మిత్రులకు పంచుతూ మాపై నిందలా!

చేస్తామని కాంగ్రెస్ చెబుతోందంటూ ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ అంశం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ తమ హామీపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.దిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ ఈ వివాదాన్ని ప్రస్తావించారు. "ఈ సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని మేం చెప్పలేదు. కేవలం ఈ దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేదాన్ని తెలుసుకునేందుకే సర్వే చేస్తామని అంటున్నాం. అన్యాయం గురించి నేను మాట్లాడగానే ప్రధాని మోదీ ఎలా స్పందించారో చూడండి. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నామంటూ మాపై నిందలు వేస్తున్నారు. కానీ ఈ సర్వేతో అసలు సమస్య ఏంటో, ఎక్కడుందో అర్థమవుతుంది. దేశభక్తులం అని చెప్పుకొనేవారు.. సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు భయపడుతున్నారు" అని రాహుల్ దుయ్యబట్టారు.కులగణనను ఏ శక్తీ ఆపలేదని, వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ తొలి నిర్ణయం దీని మీదే ఉంటుందని చెప్పారు. ఈ దేశంలో అన్యాయానికి గురైన 90శాతం మందికి న్యాయం కల్పించడమే తమ జీవిత ధ్యేయమని తెలిపారు.ప్రధాని మోదీపై రాహుల్ మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రధాని తన బిలియనీర్ స్నేహితులు తీసుకున్న రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. దేశం ఎప్పటికీ ఆయనను క్షమించదని అన్నారు. "రూ.16లక్షల కోట్లు.. ఈ డబ్బుతో 16 కోట్ల మంది యువతకు ఏడాదికి లక్ష జీతంతో ఉద్యోగాలు ఇవ్వొచ్చు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఇస్తే వారి జీవితాలు మారిపోయేవి. ఇదే రుణమాఫీ రైతులకు చేస్తే ఎన్నో ఆత్మహత్యలను అరికట్టేవాళ్లం. ఈ డబ్బుతో దేశం మొత్తానికి 20 ఏళ్ల పాటు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వొచ్చు. దేశ పౌరుల బాధలు తీర్చడానికి బదులు.. ప్రధాని తమ స్నేహితులకు లాభం చేకూర్చారు" అని రాహుల్ మండిపడ్డారు.

ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 'సామాజిక-ఆర్థిక సర్వే' హామీపై ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకే సర్వే చేస్తామని తాము చెబుతున్నామని అన్నారు. సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని తాము చెప్పలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'సంపద సర్వే' హామీ రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు.

పలుకుతున్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన ఆయన పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరంగల్ అంటే దేశానికి తలమానికమైన పీవీ, కాళోజీ, జయశంకర్ గుర్తొస్తారు. హైదరాబాద్ మాదిరిగా వరంగల్‌కు ఔటర్ రింగ్‌రోడ్డుతో పాటు ఎయిర్‌పోర్టు నిర్మిస్తాం. ఈ నగరానికి మహర్దశ తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాం. కాకతీయ యూనివర్సిటీ నిర్వీర్యమైంది. వీసీతో పాటు బోధనాసిబ్బందిని నియమిస్తాం. యూనివర్సిటీని ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్య అందిస్తాం" అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.'ప్రజలకు నిస్వార్థంగా సేవలందించే నాయకులు కావాలి. ఎంపీ టికెట్ కోసం కడియం శ్రీహరి కాంగ్రెస్‌ను సంప్రదించలేదు. కడియం వద్దకు కాంగ్రెస్ పెద్దలను పంపించాం. ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, కేసీఆర్ తోడు దొంగలని విమర్శించారు. ప్రధాని మోదీపై హర్యానా రైతులు యుద్ధం ప్రకటించారని రేవంత్ గుర్తుచేశారు. కడియం శ్రీహరిని, కావ్యను కాంగ్రెస్ పార్టీలోకి తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డి సభాముఖంగా ప్రకటించారు. చదువుకున్న కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించానని స్పష్టం చేశారు. హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతోఎ ాటు అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్ తోపాటు వరంగల్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మడికొండలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కడియం శ్రీహరి దగ్గర కోట్ల రూపాయలు చూసి ఎంపీ టికెట్ ఇవ్వలేదు.. ఆయన నిజాయితీని చూసి ఇచ్చామన్నారు. మీ బిడ్డ కడియం కావ్యను ఆశీర్వదించి.. భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందన్నారు. వరంగల్ పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తాం. వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాకతీయ యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తాం. యూనివర్సిటీకి త్వరలోనే కొత్త వైస్ చాన్సలర్ ను నియమిస్తాం. వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలని అన్నారు. కేసీఆర్ చర్చకు అసెంబ్లీకి రమ్మంటే.. పారిపోతుండు. దమ్ముంటే కేసీఆర్ కాళేశ్వరంపై చర్చకు రావాలి. మేం కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. కాళేశ్వరం ఎలా ఉందో చర్చిద్దాం అన్నారు. మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిసిపడుతున్నారు. మోడీ, కేసీఆర్ నాణానికి బొమ్మ, బొరుసు లాంటి వారని రేవంత్ విమర్శించారు. ఇద్దరు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారు. మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నాడు.. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు. మోదీ యువతతోపాటు రైతులను మోసం చేశాడు నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూశాడు. దేశ సరిహద్దులో రైతులు పోరాటం చేసి మోదీ మెడలు వంచారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనలేదు కాజీపేటకు సోనియా కోచ్ ఫ్యాక్టరీ ఇస్తే.. మోదీ మహారాష్ట్రకు తరలించుకుపోయాడు. మోదీ దేన్నీ వదలలేదు.. అన్నింటిపై పన్నులు వేశారు. బీజేపీ వాళ్లకు మత పిచ్చి పట్టుకుంది. అభివృద్ధిపై మాట్లాడకుండా బీజేపీ వాళ్లు.. మత చిచ్చు పెట్టి మూడోసారి గెలవాలని చూస్తున్నారు. వరంగల్ లో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలని, అందుకు మీరంతా సిద్ధమా అని అడిగారు.

హైదరాబాద్‌కు వరదలొస్తే కానరాని కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):సికింద్రాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న రేవంత్... సికింద్రాబాద్ లో ఏ పార్టీ గెలిస్తే కేంద్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో దానం నాగేందర్ గెలిస్తే కేంద్రంలో కీలక పదవి ఇప్పించే భాధ్యత తనదేనన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. జంట నగరాలు వరదల్లో మునిగితే కిషన్ రెడ్డి ఎక్కడికిపోయారని అన్నారు. కేంద్రం నుంచి కిషన్ రెడ్డి పైసా వరద సాయం తేలేదన్నారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. పరువు తీయడానికే అతడిని సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారు. పద్మారావు నామినేషన్‌కు కేటీఆర్, కేసీఆర్ ఎందుకు రాలేదన్నారు. ఆయనకు వాళ్లు మద్దతు ఇవ్వడంలేదు. సికింద్రాబాద్ టికెట్‌ను భాజపాకు తాకట్టు పెట్టారని ఆరోపించారు.హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే. మత సామరస్యాన్ని కాపాడింది మా పార్టీ. భారాసకు ఓటేస్తే మూసీ కాలువలో వేసినట్లే. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడిని ప్రధాని మోదీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గాలని భాజపా చూస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. గ్రేటర్ సిటీకి మెట్రో, కృష్ణా గోదావరి నీటిని తెచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ సికింద్రాబాద్ టికెట్ ను బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ పద్మారావును ఓడించి కవితకు బెయిల్ తెచ్చుకుంటారని విమర్శించారు. పద్మారావు నామినేషన్ కు కేసీఆర్, కేటీఆర్ ఎందుక రాలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి లాభం జరుగుతుందన్నారు. బస్తీలు బాగుపడాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యాలని చెప్పారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కు ఓటేస్తే మూసీ మురికి వాడలో వేసినట్లేనని విమర్శించారు. నిరుద్యోగులను ,రైతులను ప్రధాని మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏటా 20 లక్షల జాబ్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఓటమి భయంతో మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మతసామరస్యం వెల్లివిరి సిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందాలంటే మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సికింద్రబాద్ లో దానం నాగేందర్ ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. .

కేసీఆర్‌ను నమ్మితే పద్మారావు మునిగినట్టే: సీఎం రేవంత్

సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు."ఆనాడు దత్తాత్రేయని ఓడించి.. అంజన్ కుమార్ యాదవ్ సికింద్రాబాద్‌లో మూడు రంగుల జెండా ఎగరేశారు. అప్పుడు కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ 3 రంగుల జెండా ఎగరేయబోతున్నారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహించబోతున్నారు. భాజపా నాయకులు గెలిచి కేంద్ర మంత్రులు అయినా హైదరాబాద్‌కు చేసింద ేమిటి? వరదలు వచ్చి హైదరాబాద్ అతలాకుతలమైతే కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నగరానికి చిల్లిగవ్వ తేలేదు. జంట నగరాల్లో మెట్రో రైలు రావడానికి కాంగ్రెస్సే కారణం.భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. అని అన్నారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

విడుదల చేశారు.ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హాజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.

మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

తెలంగాణలో మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సెంకడియర్ పరీక్షలు జరగనున్నాయి. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో స్వీకరించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి కూడా ఇదే సమయంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 100, రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఇంటర్ ఫస్ట్, సెంకడియర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. 2023 ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది.

కలీంనగర్‌కు వెలిచాల.. హైదరాబాద్‌కు సమీర్.. ఖమ్మంకు రఘురాంరెడ్డి

ఉపఎన్నికకు, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించింది.

భారాసకు డిపాజిట్లు గల్లంతు చేస్తాం

దేశంలోనే అత్యధిక మెజార్టీని నల్లగొండ పార్లమెంట్ నుంచి రఘువీర్‌కు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ఇండియా కూటమి గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ వారి ఆదాయాన్ని తగ్గించారని ఆరోపించారు. బీజేపీ వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎన్నికల తర్వాత కొత్త రేషనకార్డులు ఇస్తామన్నారు. సాగర్‌లో 35 వేల ఎకరాలు ఎత్తిపోతల ద్వారా సాగవుతుందని వాటి పూర్తి మరమ్మతు బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నెల్లికల్లు ఎత్తిపోతలను రూ.200 కోట్లతో రెండేళ్లలో పూర్తి చేసి ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల ఎకరాలకు, సాగర్ ప్రజలకు సాగునీరు అందించిన ఘనత తమదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కట్టిందన్నారు. పోడుభూముల చట్టం ద్వారా రాష్ట్రంలో 8 లక్షల మందికి లబ్ది చేకూరిందన్నారు. స్వామినాథన కమిషన ఏర్పాటును మోదీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని మంత్రి ఉత్తమ్ అన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడి సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేసే కేసీఆర్.. ఎంపీ ఎన్నికల్లో కనీసం 2 స్థానాల్లోనైనా గెలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస 2 సీట్లు గెలిచినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్.. ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తారని ప్రశ్నించారు.నల్గొండలో భాజపా, భారాసకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి, జిల్లాకి ఏమీ చేయని భాజపాకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత భారాస మనుగడ ఉండదని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని చెప్పారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే జిల్లాలో అభివృద్ధి జరగలేదన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు తెలిపారు.

కోమటిరెడ్డికి మంచి భవిష్యత్ ఉంది:మంత్రి ఉత్తమ్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి భవిష్యత్తులో సీఎం అయ్యే అర్హత ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా అన్నారు. ఆయనకు కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్ ఉందన్నారు. వెంకట్‌రెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డికి భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కోమటిరెడ్డిని చూస్తే తనకు అసూయ కలుగుతుందన్నారు.

పోరు ఆగదు

అంటున్నారని.. రైతుల చెప్పులు ఇంకా గట్టిగా ఉంటాయని తాను మంత్రికి చెప్పనన్నారు.

సర్వమతాలను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమే..

- అన్ని వర్గాల మద్దతుతో గెలుస్తా
- మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- 'నీలం'కు భారీ మెజార్టీ ఖాయం : మైనంపల్లి హన్మంతరావు
- నామినేషన్‌కు ముందు సర్వ మత ప్రార్థనలు

మెదక్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : సర్వమతాలను గౌరవించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్ రావు,ఆవుల రాజీ రెడ్డి, మదన్ రెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసినితో కలిసి మెదక్ పట్టణానికి చేరుకున్నారు. అనంతరం వారందరితో కలిసి సర్వ మత ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. సర్వమత ప్రార్థనల తర్వాత మెదక్ కలెక్టరేట్ కు చేరుకుని జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహించిన మహానేత ఇందిరాగాంధీ హయాంలోనే అభివృద్ధి

జరిగిందన్నారు. 25 ఏండ్లుగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ, బీ ఆర్ ఎస్ నాయకులు ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఎం లేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు ఈ ప్రాంతాన్ని కేవలం ఆదాయ వనరుగా మాత్రమే మార్చుకుని ప్రజల సంపాదను కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల మోసాన్ని గ్రహించిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించి పునర్వైభవం తీసుకురావాలని ఫిక్స్ అయ్యారని తేల్చి చెప్పారు. ఇందుకు తర్కాణంగా రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్‌ను ఉదహరించారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ సర్వ మతాలకు వారి నమ్మకాలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తర్కాణంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతందని తెలిపారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానం నుంచి బీసీ బిడ్డనైనా తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. మెదక్ పార్లమెంటు ఓటర్లంతా పెద్ద మనసు చేసుకుని మీ ఇంటి బిడ్డనైనా తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుహాసిని, ఆవుల రాజీ రెడ్డి,మదన్ రెడ్డి, ఆంజనేయులు మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ చైర్మన్ సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ కామెంటరీ

మానేరుపై కూలిందోయ్
మరో మేడిగడ్డ
అదే కదా అవినీతికి
అంతులేని అడ్డా

ప్రారంభానికే నోచలేదు
ఓడేడు వంతెన
అంతలోనే హంసపాదు
మధ్యలోనే వంచనా?

- పీఎస్ రవీంద్ర

ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవాలి.
- పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా కోరారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు ఫిర్యాదులు చేయొచ్చునని ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో నియోజకవర్గంలో నిర్వహించే సభలు సమావేశాలకు సంబంధించిన ఖర్చుల వివరాలు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు

నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని, ముందు ఏ పార్టీ అభ్యర్థి తరపున దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి చేస్తామని అన్నారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు అనుమతి లేదన్నారు.ఓటర్లు ఎండలో నిలబడకుండా నీడ కొరకు షామియానాలు, టెంట్లు ఏర్పాటు చేయాలని, క్యూ లైన్ల లో టేబుల్ ఫ్యాన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు రాజకీయ పార్టీలకు సంబంధించిన కండువాలు, టీ షర్ట్స్, టోపి వంటివి ధరించి ఓటు వేయడానికి వీలులేదని, పోలింగ్ కేంద్రాల లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, నీళ్ల సీసాలకు అనుమతి లేదని తెలిపారు. మే 2వ తేదీ నుండి మే 8 తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి ఫెలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఫార్మ్ 12 డి ద్వారా ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి అవకాశం ఉందని ఇంటి వద్ద నుంచి తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని హెూం ఓటింగ్ కోసం ఇప్పటివరకు 86 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు తమ అభ్యర్థి గురించి కరపత్రాలు, గోడ పత్రికలు, ప్రకటనలు, లోకల్ ఛానళ్లు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం కొరకు ముందుగానే ఎంసి ఎంసి ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. కరపత్రాలు, గోడ పత్రికల ముద్రణలో ప్రచురణకర్తల పేర్లు, ఎన్ని ప్రతులు ప్రింట్ చేపిస్తున్నారో, ప్రింటర్ చిరునామా ఉండాలని తెలిపారు. ఇతర పార్టీల అభ్యర్థులను, పార్టీలను రెచ్చగొట్టే విధంగా వీడియోలు, ఫోటోలు, సందేశాలు ఉండకూడదని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.ఎన్నికల వ్యయానికి సంబంధించిన ఖర్చుల వివరాలలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా కు 8902199830 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ మంగిలాల్, బిఆర్ఎస్ నుండి సీహెచ్.ప్రవీణ్, అమ్ ఆద్మీ నుండి కె.సాయితేజ, కాంగ్రెస్ నుండి కె వి అశోక్, జనసేన నుండి సనత్, టిడిపి నుండి పాల్గుణరావు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

- పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వికారాబాద్ లో పర్యటించారు. ఉదయమే ఆయన పట్టణంలోని శ్రీ అనంత పద్మనాభస్వామి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. నరేంద్ర మోదీ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. మరోసారి బీజేపీని గెలిపించడం ద్వారా అభివృద్ధి కొనసాగింపునకు అవకాశం ఇవ్వాలన్నారు. మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని

ఆయన చెప్పారు. అనంతరం అక్కడి నుంచి గిరిగేట్ పల్లికి చేరుకున్నారు. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ప్రచారంలో వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ - జూనియర్ కళాశాల జయకేతనం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : బుధవారం రోజు ప్రకటించిన తెలంగాణా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించి డిఫెన్స్ ఉద్యోగం కొరకు శిక్షణ పొందే విద్యార్థులు కూడా అత్యుత్తమ మార్కులు సాధించగలరని నిరూపించారు. ద్వితీయ సంవత్సరంలో సాన్వి జూనియర్ కళాశాలకు చెందిన పొగాకు విశాల్ 985, దిడ్డి సాయి చరణ్ 979 విజ్ఞాన్ రెడ్డి 978, నస్నూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968, ఈశ్వర్ 959 ప్రథమ సంవత్సరంలో రాచకొండ రాజు, శివరాం గౌడ్, రాజకుమార్, మనిచరణ్ తేజ లు 464, 458, 457 మార్కులు సాధించారు. డిఫెన్స్ కోచింగ్ సంస్థల్లో మొదటి స్థానం లో నిలవడం పట్ల యాజమాన్యం హర్షం వెలిబుచ్చారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఎర్రంశెట్టి మునిందర్, సిరిపురం ప్రసాద్ లు, అధ్యాపకులు అభినందించారు.

యస్‌సిఇఆర్‌టి సైన్స్ సెమినార్‌లో పేపర్ ప్రజెంటేషన్‌కు పారమిత ఉపాధ్యాయుడు ఎంపిక

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు యస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణా ఆధ్వర్యంలో 25-26 ఏప్రిల్ 2024 మధ్య జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో సెమినార్ పేపర్‌ను సమర్పించడానికి ఆహ్వానించబడ్డారు. సెమినార్ పేపర్ యొక్క అంశం పాఠశాల ఆవిష్కరణల కేంద్రం - విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత ఆలోచనల కోసం ఒక పెంపకం కేంద్రం, పాఠశాల అనేది ఆవిష్కరణల కేంద్రం అనే సబ్ థీమ్ కింద రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌ని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (సెక్రేట్), తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. మొత్తం తెలంగాణ రాష్ట్రం నుండి 31 పేపర్లు సెమినార్ ప్రెజెంటేషన్ కోసం యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఆహ్వానించబడ్డారు. పాఠశాల ఆవిష్కరణల కేంద్రం థీమ్ కింద పేపర్‌ను సమర్పించడానికి మొత్తం కరీంనగర్ జిల్లా నుండి యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఎంపిక చేయబడిన ఇద్దరు ఉపాధ్యాయులలో లలిత్ మోహన్ సాహు ఒకరు. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అనే అంశంపై 2021-22 విద్యా సంవత్సరంలో యస్.సి.ఇ.ఆర్.టి. లో సాహు ఇప్పటికే సెమినార్ పేపర్‌ను సమర్పించారు. రెండు దశాబ్దాలుగా పాఠశాల విద్యలో ఇన్నోవేషన్ కల్చర్‌ను సృష్టించడంలో కీలక పాత్ర పోషించినందుకు సాహును భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ అంబాసిడర్‌గా సత్కరించింది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం పారమిత హెరిటేజ్ స్కూల్‌లోని స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్‌గా అతను చాలా మంది విద్యార్థులను ఇన్నోవేషన్ మైండ్‌సెట్‌ను సృష్టించే దిశగా ప్రేరేపించాడని చాలా మంది విద్యార్థులను జాతీయ , అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్‌లలో పాల్గొనేలా మార్గనిర్దేశం చేశాడన్నారు.

పారమిత విద్యాసంస్థలలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన , ఆవిష్కరణ పాఠ్యాంశాలను అమలు చేయడంలో కీలక పాత్ర సాహును తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో కూడా సత్కరించింది. గ్లోబల్ అచీవ్‌మెంట్ అవార్డు, మైక్రో ఇన్నోవేషన్ అవార్డ్, గ్లోబల్ టీచర్ అవార్డు, గురు బ్రహ్మ అవార్డు, మెంటర్ ఎక్సలెన్స్ అవార్డు, సావిత్రి బాయి ఫూలే జాతీయ అవార్డును విద్యా రంగంలో ఆయన చేసిన విలువైన సేవలకు గాను అందుకున్నారు. ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు సాహు ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వి యు ఏం ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రాంహెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ (జనం సాక్షి) : నేటి నుండి 27 వరకు హైదరాబాద్ లో జరగనున్న 8వ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని బి.శ్రేష్ఠ, 10వ తరగతి విద్యార్థి యం.శ్రీతేజ్ లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు,వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రాము, వ్యాయామ ఉపాధ్యాయులు సాజన్, మహేష్, రాజు లు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయభేరీ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : బుధవారం రోజున ప్రకటించినబడిన ఇంటర్ 2024 ప్రథమ , ద్వితీయ ఫలితాలలో మా కరీంనగర్ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. బుదవారం నాడు ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు.

అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి నందు బూక్య హరిక 988, జి. మహాలక్ష్మి 988. బై.పి.సి నందు యం. వివేక్ 987, యం.ఇ.సి నందు టి. హారిక 965, సి.ఇ.సి నందు జె ప్రశాంత్ 972. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు ఆర్. వైష్ణవి 468, 467(జి. శ్రీనిత్య, బి. వర్షిత్, బి. అక్షర, యస్. విష్ణువర్ధన్), 466(14 విద్యార్థులకు) బి.పి.సి నందు 436 (యస్. భార్గవి, యస్, మేఘనశ్రీ, ఎ. అభ్యుదయ) 435- (జి. మధుహాసిని), యం. ఈ.సి నందు ఆర్. హాన్సిక 473, సి.ఈ.సి నందు ఎ. మధుమిత 484 మార్కులు సాధించారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో

విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన విద్యార్థులు పట్టుదల, అహర్నిషల కృషి ఫలితంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు మరియు అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటీ జేఈఈ తదితర పోటీ పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి , తిరుపతిరెడ్డి , శ్రీనివాస్ , రాధాక్రిష్ణ , మోహన్రావుగారు, ఏజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 ఏప్రిల్ 2024

బీజేపీని ఓడించడం తక్షణ కర్తవ్యం.. ఎందుకు?

ఏప్రిల్ 21న, రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో, ప్రధానమంత్రి, బిజెపి అతిపెద్ద స్టార్ క్యాంపెయినర్ నరేంద్ర మోడీ ముస్లింలను చొరబాటుదారులని, దేశానికి నంబర్ వన్, ప్రథమ శత్రువులని అని బహిరంగంగా ప్రకటించారు. ముస్లిం సమాజంపై, కాంగ్రెస్ పార్టీపై పరుష పదజాలంతో ఉన్మాదపూరితమైన ఉపన్యాస దాడి చేశారు. ఈ ఉపన్యాసం ఈ లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద ద్వేషపూరిత ప్రసంగంగా చెప్పవచ్చు. నరేంద్ర మోదీ ఈ ప్రసంగం దేశం మొత్తం పెద్ద ఎత్తున (ఎన్నికల కమిషన్ మినహా) ప్రకంపనలు సృష్టించిందీ.. సృష్టిస్తున్నది.

అమెరికా(యూఎస్ఏ)లోని వాషింగ్టన్ డిసిలోని ఒక పరిశోధనా సంస్థ 2023లో దేశవ్యాప్తంగా మతపరమైన మైనారిటీలపై విద్వేషపూరిత ప్రసంగాల వివరాలను అందించింది. మొత్తం 668 నమోదైన ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు జరిగాయని తెలిపింది. మొత్తం సంఘటనలలో 75 శాతం బిజెపి పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి, ఢిల్లీ నుండి కూడా ఉన్నాయని పేర్కొన్నది. వీరి రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరాఖండ్, కర్ణాటక రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ సంవత్సరం మొదటి అర్ధభాగంతో పోలిస్తే, సంవత్సరం ద్వితీయార్ధంలో ద్వేషపూరిత ప్రసంగాల కేసులు పెరిగాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఆగస్టు నుండి నవంబర్ వరకు విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు పెద్ద ఎత్తున జరిగాయి. వాస్తవానికి, ఆర్ఎస్ఎస్ చీఫ్ గురు గోల్వాల్కర్ రాసిన 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో, హిందువులు బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాడటానికి బదులుగా తమ శత్రువులు – ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులతో పోరాడాలని కోరారు. అందువల్ల, భారతీయ శ్రామిక ప్రజలను ధనిక పెట్టుబడిదారీ కార్పొరేట్ సంస్థలు దోచుకోవడానికి, దోపిడీని సులభతరం చేయడానికి ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో బిజెపితో సహా మొత్తం సంఘ్ పరివార్ అహోరాత్రులు శ్రమించుతుం దనటండంలో ఆశ్చర్యం లేదు.

ఢిల్లీ సరిహద్దుల్లో మోదీ ప్రభుత్వ మూడు కార్పొరేట్ అనుకూల వ్యవసాయ వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడి 750 మంది రైతులు అమరులయ్యారని మర్చిపోకూడదు. లఖింపూర్ ఖేరీలో రైతులను కారుతో చితక్కొట్టి చంపిన బిజెపి మంత్రి అజయ్ మిశ్రా తేనీ, అతని కొడుకు వంటి దయాబ్లాలను కూడా మరచిపోకూడదు. వారిలాంటి హంతకులు, రామ్ రహీమ్ గుర్మీత్ వంటి రేపిస్టులు తరచుగా విడుదలయ్యారు. ఈ బిజెపి ముద్దాయిలు బెయిల్/పెరోల్‌పై విడుదలై హింస చేస్తున్నారు. ఇటువంటి సంఘవిద్రోహ శక్తులు ఆర్ఎస్ఎస్, బీజేపీ మూలస్తంభాలు. ముస్లింల ఊచకోతకు పిలుపునిచ్చిన తీవ్రవాద కపట సన్యాసి ఏటి నర్సింహ ఆనంద్‌కు ద్వేషపూరిత మంటలను వ్యాపింపజేసేది భాజపా, ఫాసిస్ట్ సంఘ్ పరివార్ రాజకీయ విభాగం అని కూడా మర్చిపోకూడదు.

ప్రపంచంలోని అతిపెద్ద, సుదీర్ఘ చరిత్ర కలిగిన ఫాసిస్ట్ సంస్థ ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో బిజెపి లోక్‌సభ ఎన్నికల తర్వాత అదానీ, అంబానీ వంటి అత్యంత అవినీతి కార్పొరేట్ సంస్థల మద్దతుతో హిందూ రాజ్యాన్ని లేదా దేశాన్ని సృష్టించబోతున్నారు. అప్పుడు అది ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది. అమానుషమైన మనుస్మృతిని అమలు చేయడం, దాని ప్రకారం పేద శ్రామిక ప్రజలు, పీడితులు–దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళలు, మైనారిటీలకు బానిసలుగా మాత్రమే కాకుండా అమానుష మనుషుల హోదా కల్పిస్తామంటున్నారు.

యోగి ఆదిత్యనాథ్ హయాంలో హత్రాస్‌లో దళిత బాలికపై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసి ఆమె మృతదేహాన్ని రాత్రి చీకటిలో తగులబెట్టిన పరిపాలన, అలాగే మహిళా మల్లయోధుల సంఘటనను కూడా ప్రజలు గుర్తుంచుకోవాలి. నిరంకుశ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను రక్షించేందుకు అంతర్జాతీయ పోటీల్లో దేశానికి పతకాలు సాధించిన వ్యక్తులు ఢిల్లీ పోలీసుల బూట్ల కింద నలిగారు. ఆదివాసీల ఆధిపత్య రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో రమణ్‌సింగ్ పాలనలో, ఆదివాసీలపై ఆదివాసీలను ఇరకాటంలో పెట్టే నెత్తుటి ఆట 'సల్వాజుడుం' పేరుతో వందలాది మంది ఆదివాసీలను సాయుధ బలగాలు బూటకపు ఎన్‌కౌంటర్‌లలో ఊచకోత కోసాయి. సామూహిక అత్యాచారంతో సహా క్రూరమైన దారుణాలు గిరిజన మహిళలు, లక్షలాది మంది గిరిజనులు పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లడం, ఛత్తీస్‌గఢ్ జైళ్లలో ఆదివాసీలు దీర్ఘకాలంగా కుళ్లిపోవడం వంటివి కూడా గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రస్తుత విష్ణు దేవ్ సాయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే గిరిజన వ్యతిరేక విధానాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నది.

అత్యాచారం తర్వాత బాధితురాలి కుటుంబ సభ్యులను ఎంపిక చేసి చంపిన ఉన్నావ్ రేపిస్ట్ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్‌ను ఈ పార్టీ ఎలా కాపాడిందో మనకు తెలుసు. ముస్లిం మైనారిటీల నిర్మూలనకు పూనుకున్న 11 మంది క్రూరమైన 'సంస్కృతి' బ్రాహ్మణ నేరస్థులను జైలు నుంచి విముక్తి చేసిన ఈ పార్టీ, ఐదు నెలల గర్భవతిగా ఉన్నప్పుడే బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన 7 మందిని, ఆమె పసిబిడ్డతో సహా చంపిన సంగతిని ప్రజలు ఎలా మర్చిపోగలరు? గుజరాత్‌లో సంఘీ ఫాసిస్ట్ గూండాలు, బిల్కిస్ బానోను దారుణంగా హింసించి సామూహిక అత్యాచారం చేసి చనిపోవడానికి వదిలేశారనేది మరచిపోకూడదు?

రాష్ట్రంలోని బస్తర్‌తో సహా (బీరాన్‌పూర్, కవార్ధాతో సహా) అనేక ప్రాంతాల్లో మైనార్టీలపై, ముఖ్యంగా క్రైస్తవ గిరిజనులపై తీవ్రస్థాయిలో దాడి చేసిన ఫాసిస్ట్ సంఘ్ పరివార్ దురాగతాలను మరిచిపోగలరా? అదేవిధంగా బీజేపీ పాలిత గుజరాత్‌లోని ఉనాలో చనిపోయిన జంతువుల చర్మం ఒలిచినందుకు దళిత యువకులను జీపులో కట్టేసి జీపులో అర్ధనగ్నంగా ఈడ్చుకెళ్లిన ఘటననో, బీజేపీ పాలించిన ఘటననో ఎవరైనా ఎలా మర్చిపోగలరు. మధ్యప్రదేశ్‌లో గిరిజన యువకుడిపై నాయకుడు మూత్ర విసర్జన చేయడం గిరిజనులు, దళితులపై బీజేపీకి ఉన్న ప్రేమను తెలియజేస్తోందా?

మరోవైపు, మోడీ అమృత్‌కాల్ సమయంలో, కరోనావైరస్ విజృంభణపై, దేశంలోని కార్మికులు తల్లడిల్లుతున్నారు, గంగానదిలో మృతదేహాలు తేలుతున్నాయి, ఆక్సిజన్ సిలిండర్లు లేకపోవడంతో పిల్లలు చనిపోతున్నారు. మిలిటెంట్ కార్మిక నాయకులను హత్య చేసిన సంఘటనలు. బీజేపీ హయాంలో శంకర్ గుహ నియోగి, దర్శరామ్ సాహు, రమేశ్ పరిదాలను మర్చిపోలేం. కానీ అత్యంత ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ బిజెపి ప్రజల జ్ఞాపకశక్తి బలహీనంగా ఉందని భావిస్తోంది.

హర్యానాలోని నుహ్ నుండి మణిపూర్ వరకు విష రాజకీయాలను, విద్వేష సంస్కృతిని, విభజన సంస్కృతిని వ్యాపింపజేసే బిజెపి రాష్ట్రంలోని, దేశంలోని సామాన్య ప్రజలను మోసం చేసే వ్యాపారం ఇకపై పనిచేయదని మోడీతో సహా మొత్తం బిజెపికి ప్రజలు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్లలో దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం 75 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఎందుకు పెరిగిపోయాయో, ఈ 'అమృత్‌కాల్'లో ఎందుకు అత్యంత అవినీతికి పాల్పడ్డాడో సమాధానం చెప్పాలి. అదానీ వంటి కార్పొరేట్ సంస్థలు తమ మూలధన సమీకరణను పెంచుకున్నాయా? ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సిబిఐలను ఉపయోగించి అత్యంత అవినీతిపరుడైన ఈ కార్పొరేట్ సంస్థల నుండి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా భాజపా అత్యధిక ఎన్నికల విరాళాలను ఎందుకు స్వీకరించింది? మరి బీజేపీకి విరాళాలు ఇచ్చిన తర్వాత దేశాన్ని మరింత దోచుకోవడానికి ఈ కార్పొరేట్ సంస్థలకు లైసెన్స్/కాంట్రాక్ట్ ఎందుకు ఇచ్చారు? ఇదే బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల కుబేరులను చేయటం కాదా?, దేశవ్యాప్తంగా దళితులు, ముస్లింలు, రైతులు, కార్మికులు, శ్రామికవర్గాల వేడిని తీసుకుపోవడానికి మానవ హక్కులను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు. ఈ నిరంకుశ, నిరంకుశ, ద్వేషపూరిత, హింసాత్మక ఫాసిస్టులను ఇప్పుడు ప్రజానీకం అడ్డుకోకపోతే, కేవలం కాగితం ముక్కగా భావించే రాజ్యాంగంపైనే మళ్లీ ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్ని నాశనం చేయడమే కాదు.. దేశం మొత్తం హిట్లర్ లాగా, వారి వారసులు దేశం మొత్తం తుడిచిపెట్టుకుపోతారు.

ఇటీవల, పాలస్తీనాలోని మొత్తం దేశం, అమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క ప్రోద్బలంతో, దాని వేట కుక్కలు, ఫాసిస్ట్ మారణహోమం ఇజ్రాయెల్, గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్, లెబనాన్‌లో 20,000 మందికి పైగా పిల్లలు, రోగులతో సహా 35,000 మందికి పైగా అమాయక పాలస్తీనియన్లను ఎలా చంపిందో చూసాం. సిరియా మానవత్వానికి వ్యతిరేకంగా నిరంతరం నేరాలకు పాల్పడుతోంది. ఇంతటి తీవ్రవాద దుష్ట దేశమైన ఇజ్రాయెల్‌కు ఈ సంఘీ ఫాసిస్టులు ఎంత నిర్లజ్జగా మద్దతు ఇస్తున్నారు, కేవలం ముస్లింలపై గుడ్డి వ్యతిరేకత పేరుతో. తీవ్రవాద ప్రజా వ్యతిరేక భారతీయ జనతా పార్టీ తన ద్వేషపూరిత ప్రచారాన్ని విపరీతంగా తీసుకువెళ్లి దేశం మొత్తానికి ఎన్నికలను కాషాయ కార్పొరేట్ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా గెలుచుకోవాలని చూస్తున్నది. అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం, దేశంలో గత 75 ఏళ్లలో అత్యధిక పేదరికం, ఆకలి, నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం అధికంగా ఉంది. మోడీ పాలనలో బ్రిటీష్ బానిసత్వం కంటే ధనిక మరియు పేదల మధ్య అసమానత అంతరం మరింత ఎక్కువగా ఉన్నది. మంచి భవిష్యత్తు కోసం, ప్రజాస్వామ్యం, శాంతి, లౌకికవాదం, కుల ఆధారిత రిజర్వేషన్లు, రాజ్యాంగం పరిరక్షణ కోసం మత ఛాందసవాదం, విద్వేషం, విభజనలకు వ్యతిరేకంగా గళం విప్పి భాజపాకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఓటు వేసి రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని కాపాడుదాం!

- తుహిన్,
(విప్లవ సాంస్కృతిక వేదిక కుల నిర్మూలన ఉద్యమ కన్వీనర్), 9425560952

తెలుగు స్వేచ్ఛానుసరణ: మన్నవ హరిప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు. 9346508846

ఓటమి భయం, అహం, అబద్ధం!

ఓటమి భయం, ఒక దిక్కు అహం! మరో వైపు అబద్ధం మీద అబద్ధం, మనిషిని ఆగమాగం చేస్తుంది.ప్రస్తుతం మన భారత ప్రధాని పరిస్థితి అలాగే ఉన్నది. కాంగ్రెస్ మ్యానుఫాస్టో గురించి ఆయన మాట్లాడిన అబద్ధపు, విద్వేషపు ఉపన్యాసాల మీద దాదాపు 210 మంది పౌరులు పీఎం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడినారని,ఎన్నికల కమిషన్ కు చర్యలు తీసుకోవాలని,పిర్యాదు చేశారు.రెండు ఇండ్లు ఉంటే ఒక ఇల్లు తీసుకుంటారని, గోడల, గిన్నెల ఎక్సరే కూడ తీసుకుంటారని, కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేయడం దేశమంతా చూసింది. గెలుపు కోసం ఇంత దిగజారుడు తనం, మన దేశ రాజకీయాల్లో ఎన్నడూ ఎరుగనిది! ఇదంతా, ఇలా ఎందుకంటే? మనిషి అనే వాడు, అతను ఏ స్థాయి వాడు అయినా సరే, తనని తాను ఎక్కువ ఊహించుకోవడం వల్లనే అసలు సమస్యలు వస్తున్నాయి.

రాజకీయాల్లో అయినా, ఇంకా ఇతర ఏ రంగంలో ఉన్నవారు అయినా ఇలా ఎక్కువ ఊహించుకుని, సమాజం తో మింగిల్ కాలేక ఒంటరి అయిపోతున్న పరిస్థితి ఉన్నది అంటే అతిషయోక్తి కాదు! వ్యక్తి గత ఈగోలు వారిలో ఇంగితాన్ని దెబ్బ తీస్తున్నాయి. సహజంగా కాలం తో పాటు అప్డేట్ కాలేని వారు, ఏడాదికి మూడు సార్లు మారే వాతావరణం ను అర్థం చేసుకోని వారు, అది ఏ రకం మార్పు అయినా, ఆ మార్పును అంగీకరించని వారుగా ముద్రపడి పోతుంటారు. రంగం ఏదయినా తమని తాము ఎక్కువ, అంటే అతిగా ఊహించుకునే వారు కుప్పలా కూలిపోక తప్పదు, అనేది చరిత్ర చెబుతున్న సత్యం!

సత్యమే శాశ్వతం!

సత్యం అనేదే శాశ్వితం!సత్యం ను అసత్యం గా ప్రచారం చేస్తూ, తమ పబ్బం గడుపుకునే వారు ఎంతకాలమూ మనగల లేరు. రాజకీయాల్లో ఇది సమాజం చూస్తున్నది. తనకే ఎక్కువ తెలుసు అని విర్రవీగే వారు కూలిపోడానికి, కొంత సమయం పడుతుంది, కావచ్చు, కాని కూలి పోవడం, మట్టి కరవడం చూసాము, సమాజం కన్నా తాము ఎక్కువ, అతీతులం అని భావించి, తనాషాహీగిరిని కొనసాగించిన, అహం తో పాలన ను విచ్చలవిడిగా చేసిన తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను చూసాము. జనం ఒకప్పుడు ఉద్యమ నేతగా ఆయనను నెత్తిన ఎక్కించుకుని, పది ఏండ్లు అధికారం అంతగట్టి, ఎలా నేలకేసి కొట్టారో చూసాము!ఆ షాక్ నుంచి కేసీఆర్ ఇంకా తేరుకోలేదు, ఆయన అహం ఆయనను ఇంకా తేరుకునే విధంగా అవకాశం ఇవ్వడం లేదు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది ఏండ్ల పాలన కు సంబంధించి ఇదే పరిస్థితి, సేమ్ టూ సేమ్ కనిపిస్తున్నది. జూన్ నలుగున అసలు పీపుల్ మ్యాండేట్ ఎలా ఉంటుందో తేలుతుంది.

పేదోడు ఇంకా పేదోడు అయ్యిండు!

దేశంలో ఈ పది ఏండ్లలో పేదోడు, ఇంకా నిరుపేద అయ్యాడు, కనీసం నెలకు పది వేలు ఆదాయం కూడ లేని 80 కోట్ల మంది ప్రభుత్వం ఇచ్చే ఐదు కేజీ ల రేషన్ మీద ఆధారపడి బతికే పరిస్థితి ఉన్నది. నిరుద్యోగులు చదువుకున్న వారే 23 కోట్లకు పైగా ఉన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం 100 రోజుల పని, కనీస వేతనం లేదు.ఆడబిడ్డలకు రక్షణ లేదు. అసమానతలు దారుణంగా పెరిగాయి. అధిక ధరలు కోట్ల కుటుంబాలను తీవ్ర ఆర్థిక సంక్షోభం లో ముంచాయి. మొత్తం అబద్దాలే, మనకు బుక్కెడు బువ్వ పెడుతున్న రైతన్న సుఖంగా లేడు, ఋణ మాఫీ లేదు, కనీస ఆదాయం లేదు, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు!75 ఏండ్ల ఆమ్రిత్ భారత్, వికసిత్ భారత్ లాంటి పేర్లు, బేటీ బచావో, బేటీ పఢవో, బేటీ బడావో లాంటి ఆకర్షనీయమైన పేర్లు పెట్టి, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ, మందిర్, మస్జీద్ అంటూ విభజన రాజకీయాల తో పబ్బం గడిపారు. ఇంకా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లోనూ అవే విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు,99 శాతం విపక్షాల మీద అబద్దాలు, ఇండియా కూటమి, కాంగ్రెస్ మ్యానుఫాస్టో మీద దుష్ప్రచారం, మొత్తం ప్రధాని మొదలు,హోమ్ మంత్రి వరకు, బీజేపీ ముఖ్య నేతలు ఈ దేశం ఆత్మ అయిన రాజ్యాంగం ను మార్చే దిశన కదలడం ను దేశం చూస్తున్నది. వారి పక్కా ఎజండా నే దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీ లకు మోసం చేయడం, ఓట్లు వేయించుకుని రాజ్యాంగం మార్చి, దాదాపు 70 కోట్లు ఉన్న బడుగు, బలహీన వర్గాల కు నష్టం చేయడం, ఈ వాస్తవ పరిస్థితి ని అర్థం చేసుకోవడం అవసరం! అందుకే ఈ నిజం తెలువకుండా గందరగోళంగా మాట్లాడుతున్నారు. విభజన రాజకీయాలు చేస్తున్నారు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

తొలి శత్రువు

ఈ సమాజమే నాకు తొలి శత్రువు..
చెలిమినేని చేయూతను ఇవ్వదు కనుక
ఈ సమాజమే నాకు తొలి శత్రువు
వర్ణం అనే రంగును పులుముకున్నందున
వివక్షత అనే విష జ్వాలలతో ఎగిసిపడుతున్నందున
ఈ సమాజమే నాకు తొలి శత్రువు
ప్రతిభకు ప్రథమ కొలమానం వర్ణమే అంటున్నందున
ఈ సమాజమే నాకు తొలి శత్రువు ధనిక దారిద్ర్య
భేదాలను సృష్టించుకున్నందున
పెంచి పోషించుకుంటున్నందున
ఈ సమాజమే నాకు తొలి శత్రువు
అధికారం అహంకారం అవుతున్నందున
ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్నందున
ఈ సమాజమే నాకు తొలి శత్రువు లోబులు
రాజ్యమేలుతున్నందున అధికారులు తమకు తామే
అమ్ముడు అవుతున్నందున
ఈ సమాజమే నాకు తొలి శత్రువు
లోకం నుండి మంచిని వెలివేస్తున్నందున
చెడును మడికట్టుకుని
పూజిస్తున్నందున
ఈ సమాజమే నాకు
తొలి శత్రువు....

కురిమిళ్ళ శ్యామ్
మంగపేట

ఒక్క ఓటే కదా అనే నిర్లక్ష్యం వద్దు

ఒక్క ఓటుతో గతంలో ఎన్నో
ప్రభుత్వాలు కూలి పోయాయి..
మారి పోయాయి.
ఒక్క ఓటు
వ్యక్తి తల రాతనే కాదు
దేశ భవిష్యత్తు ను మార్చేస్తుంది.
ఒక్క ఓటుతో ఒకటో కింగ్ జేమ్స్
గెలిచి ఇంగ్లాండ్ రాజయ్యాడు.
ఒక్క ఓటుతో జర్మనీ నియంత
హిట్లర్ నాజీ పార్టీ కి అధ్యక్షుడు
అయ్యాడు.
ఒక్క ఓటుతో భారత్ ప్రధాని
వాజ్ పాయ్ ప్రభుత్వం కూలి
పోయింది.
ఒక్క ఓటుతో జాన్ ఆడంస్,
రూథర్ ఫర్డు అమెరికా
అధ్యక్షులు అయ్యారు.
ఒక్క ఓటు అనే కదా అని
నిర్లక్షం చేస్తే తప్పదు ముప్పు.
ఒక్కడినే కదా అని ఓటు
వేయడం మనకు.
మీరు వేసే ఓటు దేశ,రాష్ట్ర
ముఖ చిత్రం ను మారుస్తుంది.
ఓటు వేయుట మన
ధర్మం,కర్తవ్యం,జన్మ హక్కు.
ఓటు వేద్దాం ప్రజాస్వామ్య
వ్యవస్థను పటిష్టం చేద్దాం.

కామిడి సతీష్ రెడ్డి,
రామన్న గూడెం తండా
ప్రధానోపాధ్యాయులు. రేగొండ,
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

ఆయుధాలా...? ఆభరణాలా...?

ఓటు...ఒక వజ్రాయుధం...
ఎంతో ఆశతో అంబేద్కర్
ప్రజలకు...హక్కుగా...అందించిన
మహాశక్తివంతమైన మంత్రదండం...
రాజ్యాంగం...ఒక రక్షణ కవచం...
ఎంతో ముందుచూపుతో
అంబేద్కర్ పాలక ప్రభువులకు
రామమంత్రంగా అందించిన
రాజదండం...
తన జీవితం మొత్తం
దేశసేవకే అంకితం చేసి...
తన రక్తాన్ని స్వేదంగా చిందించి...
తన జ్ఞానాన్ని జ్యోతిగా వెలిగించి...
అందించిన ఈ రెండు
కొందరికి ఔషదాలు...
కొందరికి ఆయుధాలు...
తల్లి భరతమాత మెళ్ళో
మెరిసే బంగారు ఆభరణాలు..
కానీ భారతావనికి ఈరెండు వరాలను
ప్రసాదించిన అంబేద్కర్ ఆశయమొక్కటే...
ప్రజాపాలన... కావాలని...
ప్రజారాజ్యం... రావాలని...
ప్రజాస్వామ్యం... వర్ధిల్లాలని...
ప్రజసంక్షేమానికి పెద్దపీట వేయాలని...
144 కోట్లమంది భారతీయులంతా...
ఒకే మాట...ఒకే బాట...ఒకే జాతిగా
భిన్నత్వంలో...ఏకత్వంతో... స్వేచ్ఛా...
స్వాతంత్ర్యాలతో... సమానత్వంతో...
సౌభ్రాతృత్వంతో... చిరునవ్వులు
చిందిస్తూ... హాయిగా.. గర్వంగా..
గౌరవంగా... సుఖసం తోషాలతో
సురక్షితంగా... సుభిక్షంగా...
జీవించాలని...

- పోలయ్య కూకట్లపల్లి

బూటకపు ఎన్నికలను బహిష్కరించండి!

ఏప్రిల్ 19 నుండి జూన్ 1 వరకూ జరగనున్న 18వ లోక్ సభ, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం విధాన సభల ఎన్నికలను బహిష్కరించాలని, దేశానికీ, ప్రజలకూ అత్యంత ప్రమాదకరంగా మారిన బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భారతీయ జనతా పార్టీనీ, దాని జాతీయ ప్రజాస్వామిక కూటమి– ఎన్‌డీఏను తన్ని తరమాలని, కార్పొరేట్ అనుకూల సరళీకరణ–ప్రైవేటీకరణ–ప్రపంచీకరణ విధానాలను అమలు చేసే కాంగ్రెస్, దాని ఇండియా కూటమిని వ్యతిరేకించాలనీబీ ఓటు అడగడానికి వచ్చే ఇతర పార్టీలను ప్రజా కోర్టు బోనులో నిలబెట్టాలని, ప్రజల వాస్తవిక ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని స్థాపించాలనీ, ప్రస్తుత ప్రజా రాజ్యాధికార అంగాలను రక్షించాలనీ, బలోపేతం చేయాలనీ, వాటిని విస్తరింపచేయాలనీ, ఆఖరుగా లౌకిక, ప్రజల ప్రజాస్వామిక గణతంత్ర భారతీయ సమాఖ్యను స్థాపించడం కోసం ప్రస్తుతం దేశంలో జరుగుతున్న వర్గ పోరాటం – ప్రజాయుద్ధం/గిరిల్లా యుద్ధం, నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంలో భాగం కావాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), కేంద్ర కమిటీ దేశ పీడిత వర్గాల, ప్రత్యేక సామాజిక సెక్షన్ల, కశ్మీర్ సహా ఈశాన్య జాతుల ప్రజలకు పిలుపునిస్తున్నది.

రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఉత్పన్నమైన పరిస్థితి, ప్రత్యేకించి రష్యా విప్లవం ద్వారా సోవియట్ యూనియన్ రూపంలో ఒక శక్తివంతమైన సోషలిస్టు శిబిరం ఏర్పడడం, జాతీయ విముక్తి ఉద్యమాలు, కార్మిక వర్గ ఉద్యమాల కారణంగా సామ్రాజ్యవాదులు వలస దేశాల్లో తమ ప్రత్యక్ష పాలనను విడనాడి దాని స్థానంలో నయా వలసవాద పాలన, అంటే పరోక్ష పాలన, దోపిడీ, నియంత్రణను ప్రారంభించాయి. ఇందులో భాగంగానే ఆంగ్లేయులు భారత్ ను వదలి వెళ్లడంతో 1947 నుండి భారత్ ఒక అర్ధ వలస, అర్ధ భూస్వామ్య ఆర్థిక, సామాజిక వ్యవస్థగా మారింది. దీని అధికార పగ్గాలు సామ్రాజ్యవాదుల కనుసన్నులలో నడుచుకొనే భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల చేతుల్లోకి వచ్చాయి. ఇక్కడ రైతులకూ, కార్మికులకూ, మధ్య తరగతికీ, చిన్న–మధ్యస్థ పెట్టుబడిదారులకూ, దళితులకూ, ఆదివాసులకూ, మత మైనారిటీలకు ప్రత్యేకించి ముస్లింలకు అధికారమూ లభించలేదు, వాస్తవ హక్కులూ లభించలేదు. అందుచేత 1947లో వచ్చినది నిజమైన స్వాతంత్ర్యం కాదు, అది నామమాత్రమైన స్వాతంత్ర్యం. ఇంగ్లీష్ వాళ్ల వారసత్వంగా లభించిన పార్లమెంటు, పార్లమెంటు ప్రజాస్వామ్యం, పార్లమెంట్ ఎన్నికలు అసలైనవి. కావు, కేవలం బూటకమైనవి. ఎందుకంటే ఇంగ్లిష్ వాళ్లు వెళ్లిపోయిన తర్వాత మన దేశంలో స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాధికారమేదీ స్థాపించబడలేదు. అందువల్ల మా పార్టీ ఈ ఎన్నికలను బూటకమని చెప్తూ వీటిని బహిష్కరించమనీ, నిజమైన ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని పొందడానికి, నిజమైన అర్థంలో లౌకిక, ప్రజల ప్రజాస్వామిక గణతంత్ర భారతీయ సమాఖ్యను స్థాపించడం కొరకు జరుగుతున్న విప్లవోద్యమంలో భాగంకమ్మని పిలుపునిస్తున్నది.

రాబోయే అయిదేళ్లలో దేశ ప్రజలను దోపిడీ పాలక వర్గాలకు చెందిన ఏ ముఠా పాలిస్తుందో, వారిని దోపిడీ చేస్తుందో, అణచివేస్తుందో నిర్ణయించడానికి మాత్రమే ఈ ఎన్నికలు జరుగుతాయి. మన దేశంలో మొదటి నుండీ స్వతంత్రమైన, స్వచ్ఛమైన, నిష్పాక్షికమైన సాధారణ ఎన్నికలు అనేవి ఒక ప్రహసనం, నాటకం, ఉత్త బూటకం తప్ప మరేం కాదు. ఎన్నికలు ఎన్నడూ కూడా ధనబలం, భుజబలం, కులపీడన, వివక్ష, మతోన్మాదం, భయోత్పాతం, వత్తిడి, నిర్బంధం, అవినీతి, మద్యం నుండి విముక్తి కాలేదు. దేశ పార్లమెంట్ పని విధానంపై చూపు సారిస్తే శాసన వ్యవస్థ (పార్లమెంట్, అసెంబ్లీలు) ప్రజాస్వామిక ప్రక్రియ పేరుతో ప్రజా వ్యతిరేక, దేశ ద్రోహ, దేశ–విదేశ కార్పొరేట్ అనుకూల విధానాలనూ, చట్టాలను రూపొందించే అడ్డా తప్ప మరేం కాదని స్పష్టవుతుంది. అది దేశ జనాభాలోని 90 శాతంగా వున్న కార్మికులూ, రైతులూ, మధ్య తరగతి ప్రజలను మోసపుచ్చే, మాయ చేసే సాధనం. ఈ ఎన్నికల ద్వారా కేంద్రంలో, రాష్ట్రాల్లో సుదీర్ఘ కాలం పాటు అధికారంలో వున్న కాంగ్రెస్, గత పదేళ్ల నుండీ వరసగా అధికారంలో వున్న బీజేపీ, ఇతర పార్టీల ప్రభుత్వాలు ఆర్థికాభివృద్ధి పేరుతో దేశ విదేశ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను నెరవేర్చాయి. ఇప్పటి వరకూ అమల్లో వున్న అన్ని ప్రజా వ్యతిరేక విధానాలనూ ప్రారంభించింది కాంగ్రెసే. అది ప్రజా ఉద్యమాలను అణచిపెడ్తూ వచ్చింది. కాగా భారతీయ జనతా పార్టీ తన పాలనకు సంబంధించిన రెండు కాలావధుల్లో భారత్ ను హిందూ దేశంగా మార్చాలనే తన మాతృసంస్థ, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు సంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ – ఆర్ఎస్ఎస్ ప్రకటించిన ఎజెండాను అమలు చేస్తూ ప్రజా వ్యతిరేక అంటే కార్

సర్టిఫికేట్ ఇన్ యోగా మెడిటేషన్ ఫలితాలలో స్వప్న అద్భుత ప్రతిభ

హైదరాబాద్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)

హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రసిద్ధ చౌదరి రన్బీర్ సింగ్ ప్రభుత్వ విశ్వవిద్యాలయం, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ చే గుర్తించబడిన అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నిర్వహించిన యోగా మెడిటేషన్ సర్టిఫికేట్ కోర్సు ఫలితాలలో స్వప్న ఉత్తీర్ణత సాధించారు. చేతన ఫౌండేషన్ ఫర్ మెంటల్ హెల్త్ అధ్యక్షులు, పునరావాస వృత్తి నిపుణులు, స్పెషల్ ఎడ్యుకేటర్ ఓ స్వప్న కు ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు హన్స్, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ శర్మ యోగ మరియు ధ్యానం యొక్క అభ్యాసంలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించినట్లు ధృవీకరణ పత్రం సర్టిఫికేట్ ఐడీ 5852693397811ను అందజేశారు. ఈ సందర్భంగా చేతన సైకాలజికల్ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లో ఈ రోజు జరిగిన సమావేశంలో స్వప్న ను ప్రముఖ పునరావాస మనస్తత్వవేత్త డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

రైతు భూమిలో అక్రమ లే అవుట్

- ప్రభుత్వ భూమిలో వెంచర్ నిర్వహిస్తున్న వెంచర్ నిర్వాహకులు
- చూసి చూడనట్లుగా ప్రభుత్వ అధికారులు
- అడ్డుకున్నా రైతుపై అక్రమంగా కేసులు

ఇబ్రహీంపట్నం ,ఏప్రిల్ 24 (జనం సాక్షి)

యాచారం మండల కేంద్ర పరిధిలోని చింతపట్ల రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 72,నుంచి 100 వరకు గల దాదాపుగా 60 నుంచి 100 ఎకరాల వరకు మొండిగౌరెల్లి శివారు ప్రాంతంలో వెంచర్ నిర్వాహకులు వెంచర్ నిర్వహిస్తున్నారు, దీనిలో భాగంగా ఒక రైతుకు సంబందించిన భూమి 5-30 గుంటల భూమి సర్వే నెంబర్ 83,84,85లలో వెంచర్ నిర్వాహకులు రైతు భూమిని లే అవుట్ చేసి వెంచర్ నిర్వహిస్తున్నారు దీనిని రైతుపై అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వివిధ రకాలుగా మానసికంగా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని రైతు ఆవేదన చెందుతున్నాడు, మరల గత నెల రోజుల నుంచి రైతుతో బేరసరాలు ఆడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని ఆవేదన చెందుతున్నాడు, నేను భూమిని అమ్మకున్న నా పేరు మీద ఉన్న భూమిని సర్వే నెంబర్లు 83, 84, 85లలో 5-30 గుంటల భూమిని లే అవుట్ చేసి ప్లాట్లుగా చేస్తున్నాడు అని ఏ అధికారికి చెప్పిన ఎలాంటి స్పందన లేదని వాపోతున్నాడు, వెంచర్ నిర్వాహకుల నుంచి నాకు ప్రాణహాని ఉందని అలాగే నా భూమిపై లే అవుట్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆవేదన చెందుతున్నాడు.

పేదలందరికీ తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలి

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)

మారుమూల గ్రామాల ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో రాయితీతో కూడిన వైద్య సేవలు అందించాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు బుధవారం వికారాబాద్ పట్టణంలో సరిత చిన్న పిల్లల ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు నిరుపేదలు ఎక్కువగా ఉన్నందున రాయితీతో కూడిన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట జడ్పిటిసి కాలే జయమ్మ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం వారిని కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కుమార్, మున్సిపల్ రోడ్ లీడర్ సుధాకర్ రెడ్డి, మొయినాబాద్ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయానికి అందుబాటులోకి పుష్పక్ బస్సులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 24(జనం సాక్షి)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శంషాబాద్ విమానాశ్రయంనికి రూటులో వెళ్ళే పుష్పక్ బస్సులు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని డిఎం కంటోన్మెంట్ మెహిదీపట్నం డిఎం. వివి మూర్తి, కంటోన్మెంట్ డిఎం రామ్మోహన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఇప్పటికే కొన్ని పుష్పక్ బస్సులు తేది 15-04-2024 నుండి కొన్ని బస్సులు ప్రారంభించామని, మిగతా బస్సులు 24-4-2024 తేదీ నుండి మెహదీపట్నం ఫ్లైఓవర్ నుండి వెళ్ళుటకు బదులుగ మెహదీపట్నం వెజిటేబుల్ మార్కెట్, రేతి బౌలి, అత్తాపూర్, ఉప్పర్ పల్లి, రాజేంద్రనగర్ చౌరస్తా, ఆరాంఘర్ నుండి విమానాశ్రయానికి నడుపబడు చున్నవని మాసబ్ ట్యాంక్, విజయనగర్ కాలనీ, హుమాయూన్ నగర్, మెహదీపట్నం, రేతి బౌలి, అత్తాపూర్, ఉప్పర్ పల్లి, రాజేంద్ర నగర్ ఎక్స్ రోడ్డు ప్రాంతాలలో నివసించే ప్రయాణికులు విమానాశ్రయానికి వెళ్ళడానికి ఈ పుష్పక్ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొనగలరని అర్ధరాత్రి 00: 25 నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మండి ప్రతి గంటకు ఒక బస్సు నడుపబడునని తెలియజేశారు.

యూఎస్ ప్రభుత్వంచే నిర్మాన్ ఎన్జీవోకు గ్లోబల్ గుర్తింపు

ఖైరతాబాద్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :

2024న నగరంలోని ఎంపీపీస్ పాఠశాలలో ఎర్త్ డే నేపథ్యంతో మొక్కలు నాటడం ద్వారా, దాని గౌరవనీయమైన సీఎస్ఆర్ భాగస్వాముల ద్వారా సాధ్యమైన 19 సంవత్సరాల సామాజిక ప్రభావానికి సంబంధించి యూఎస్ ప్రభుత్వం ఇటీవలి గ్లోబల్ గుర్తింపుని నిర్మాన్ ఎన్జీవో జరుపుకుంది. యూఎస్ డిపార్ట్‌మెం ట్ ఆఫ్ స్టేట్ స్పాన్సర్ చేసిన ప్రతిష్టాత్మక ఇంటర్నేష నల్ విజిటర్స్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్(ఐవిఎల్పీ)లో నిర్మాణ్ గ్లోబల్ సీఈఓ మయూర్ పట్నాలా పాల్గొ న్న నేపథ్యంలో ఎన్జీఓ ఎర్త్ డే నేపథ్యంలో పర్యావ రణానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ విజయాన్ని జరుపుకోవాలని ఎంచుకుంది. ఈ కార్యక్రమం లో నిర్మాణ్ ఆర్గనైజేషన్ గ్లోబల్ సీఈఓ మయూర్ పట్నాల, పాఠశాల విద్యార్థులు, నిర్మాణ్ ఉద్యోగులు పాల్గొన్నారు. భారతదేశంలో, ప్రపంచ వ్యాప్తం గా వెనుకబడిన వర్గాలకు సేవ చేయడంలో వారి 19 సంవత్సరాల విశేషమైన నిబద్ధతకు దాని గు ర్తింపును తెలియజేస్తూ గ్లోబల్ సీఈఓ, నిర్మాణ్ ఆ ర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయూర్ పట్నాల మా ట్లాడుతూ.. ప్లాంటేషన్ కార్యకలాపాల ముఖ్యమైన చర్య ద్వారా నిర్మాణ్ ప్రయాణంలో ఒక ముఖ్య మైన మైలురాయిని జరుపుకోవడానికి ఇది ఒక గొప్ప మార్గం అన్నారు. 'ఎర్త్ డే' చుట్టూ చేయడం అనేది కేక్ మీద ఐసింగ్ అవుతుందన్నారు. నిర్మా ణ్ ఆర్గనైజేషన్, ఒక ప్రభుత్వేతర సంస్థ అని, గత 19 సం.లుగా విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక త, ఆరోగ్యం, శ్రేయస్సు, కమ్యూనిటీ డెవలప్‌మెం ట్, సామాజిక నాయకత్వం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించి సామాజిక పనికి అంకితం చేయబ డిందన్నారు.

కష్టపడ్డ ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్‌లో తగిన గుర్తింపు

ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 24(జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్ లో తగిన గుర్తింపు లబిస్థుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యాలాల మండలంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైయారు.ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో యాలాల మండలంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించింది అంటే అది యువజన కాంగ్రెస్ నాయకుల కష్ట ఫలితమని గుర్తుచేశారు. అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని పిలుపు నిచ్చారు. కష్టపడ్డ ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్‌లో ఎవరి సామర్థ్యానికి వారికి సరేపోయే విధంగా అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్యేగా తాను భాధ్యత తీసుకుంటాననీ యువజన కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ జీషన్ హైమద్, కృష్ణం రాజు చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ, కావాలి సంతోష్ అసెంబ్లీ ఇంచార్జీ, బస్వరాజు మండల ఇంచార్జీ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోడీ, కేడిలను నమ్మి ఓటయ్యొద్దు:కేటీఆర్

శామీర్ పేట్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)

వచ్చే ఎంపీ ఎన్నికల్లో దేశంలో మోడీ, రాష్ట్రంలో కేడీ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడు తున్నారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం తుంకుంట దొంగల మైసమ్మ చౌరస్తా లోని వెంచర్‌లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సమా వేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో వలస పక్షులకు ఓటేసి మోస పోవద్దన్నారు. 12 ఎంపీ సీట్లు గెలిస్తే కేసీఆర్ మోడి, కేడిని మెడలు వంచు తాడని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన రోడ్ షో సభ కార్య క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుతోపాటు ఎమ్మెల్యేలు మల్లా రెడ్డి, వివేకానంద, కృష్ణారావు, రాజశేఖర్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబి పూర్ రాజులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, దయానంద్ గుప్తా,మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ యువనాయకులు భద్ర రెడ్డి, మేయర్లు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన పూలపల్లి జగదీష్ యాదవ్

మల్కాజిగిరి, ఏప్రిల్ 24 (జనం సాక్షి)

బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయి భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో ఒగ్గు మురళీకృష్ణ, యాదగిరి, రాజు, కిరణ్ యాదవ్, మహేందర్ 50 మంది మిత్రులతో కలిసి సొంతగూటికి చేరుకున్నానని మౌలాలి డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు పూలపల్లి జగదీష్ యాదవ్ తెలిపారు. మౌలాలి కార్పొరేటర్ కార్యాలయంలో జగదీష్ యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర యువజన మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్ తో కలిసి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పూలపల్లి జగదీష్ యాదవ్ మిత్రబృందం పార్టీలో చేరడంతో మౌలాలి డివిజన్‌లో మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎన్ వెంకటేష్, శేఖర్ యాదవ్, సాయిబాబు, లింగారావు, మేకల మోహన్ యాదవ్, శివ గౌడ్, వెంకటేష్ నేత, భరత్ భూషణ్, రమణ, జాంగిర్, మహేష్, సత్యనారాయణ, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

కుల,మతోన్మాదులను కూకటివేళ్ళతో పెకిలిద్దాం

- కుల్కచర్క కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో రంజిత్ రెడ్డి
- ఎన్నికల రణంలో గెలిచిన వెంటనే రుణమాఫీ
- ఒక్క జాబు ఇవ్వని బీజేపీని ఎందుకు గెలిపించాలి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 24 (జనం సాక్షి):

రంగారెడ్డి జిల్లాతో పాటు యావత్ తెలంగాణ వ్యాప్తంగా కుల, మతోన్మాదులను కూకటివేళ్ళతో పెకిలించాల్సిన ఆవశ్యకత ఉందని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ చేవెళ్ళ ప్రాంతం కుల, మత సామరస్యతకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఇక్కడి మనుషులంతా సమానత్వ భావనతో జీవిస్తారని అన్నారు. బుధవారం పరిగి అసెంబ్లీ నియోజక వర్గం కుల్కచర్ల మండలంలో స్థానిక ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు టీ రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. దేశ యువతకి ఒక్క జాబు ఇవ్వని బీజేపీని ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల రణంలో గెలిచిన వెంటనే రుణమాఫీ, రేవంతన్న నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని హామీనిచ్చారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న విష ప్రచారం నమ్మొద్దని రంజిత్ రెడ్డి హితవు పలికారు. ఆ పార్టీ మోసపూరితమైన పట్టించుకోవద్దని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన మూడు నెలల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నాకు పెద్ద ఎత్తున ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కేటీఆర్‌తో కలిసి ర్యాలీలో పాల్గొన్న సింగిరెడ్డి

కాప్రా, ఏప్రిల్ 24 (జనం సాక్షి)

మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా, బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..లోకల్ అభ్యర్థి ఆర్ఎల్ఆర్‌ను గెలిపించుకుందామని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

హస్తం గుర్తుకు ఓటేయండి..!

- చేవెళ్ల ఎంపి అభ్యర్థిని గెలిపించండి
- హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ భరోసా

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :

హస్తం గుర్తుకు ఓటేసి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని..శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా నిజమైన అభివృద్ధిని స్వాగతించాలని సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు, హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ భరోసాని వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధి రామకృష్ణ నగర్ లో చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అవి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందాలని... వారి అభ్యున్నతికి కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వారన్నారు. శేరిలింగంపల్లి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఓట్లతో ఆశీర్వదించడం ద్వారా చేవెల్ల ఎంపి సీటును భారీ మెజార్టీతో గెలిపించుకుని నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని... ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, నియోజకవర్గంలో పరిధి ప్రతి నిరుపేదకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో కర్రలతో ఫ్యాన్లు తిప్పుకోవాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఈ నెల 26 న మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. కరెంటు కోత కారణంగా ఉదయం నుంచి కరెంటు లేకపోవడంతో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కర్రలతో ఫ్యాన్‌ను తిప్పుతూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కర్రలతో ఫ్యాన్లు తిప్పుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఎద్దేవా చేశారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ దుస్థితి ఎన్నడూ లేదన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన

- ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే క్యాంపు కార్యాలయాల ఏర్పాటు
- ఖిల్లా ఘనపురంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటి మండల క్యాంపు కార్యాలయం ఏర్పాటు
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 24 (జనం సాక్షి)

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ప్రజాపాలన చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం మెరుగుపడుతో పాటు ప్రజల వ్యయ, ప్రయాసలు దూరమ వుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపు కార్యాల యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వారి వారి సమస్యలను నమోదు చేయించవచ్చన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరి కోసం, కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు సైతం ఈ కార్యాలయంలో అందించవ చ్చునని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మండల స్థాయి క్యాంపు కార్యాలయాన్ని ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్యాంపు కార్యాలయంలో వనపర్తిలోని ఎమ్మె ల్యే ప్రధాన క్యాంపు కార్యాలయంకు సంబంధించిన వ్యక్తులు పనిచేస్తారని ఎప్పటికప్పుడు మండల స్థాయి క్యాంపు కార్యాల యం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఓమేష్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ప్రస్తుత మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, ప్రకాష్, బెస్త నారాయణ, లక్ష్మారెడ్డి, సొన్నతిరమేష్, రవినాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

సెంటిమెంట్‌తో ఓటు వేస్తే సమస్యలు తప్పవు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

సెంటిమెంట్‌తో ఓటు వేస్తే మనకు సమస్యలు వస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు పచ్చి అబద్ధాలను కూడా నిజాలని చెప్పుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం కానీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసిఆర్ ప్రభుత్వం కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు అవుతాయని, ఇప్పటికే కొన్ని హామీలు అమలు అవుతున్నాయని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని పథకాలు అమలు కాకుండా ఆగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. శంకుస్థాపన చేసిన రోజే భవన నిర్మాణం ఎలా పూర్తి అవుతుందో బిఆర్ఎస్ , బిజెపి నాయకులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, వారిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు వారిని ఓడించారని ఆయన అన్నారు . ఇన్నాళ్లు ఇంట్లో కూర్చుని అసెంబ్లీ కి రాకుండా మొఖం చాటేసిన బిఆర్ఎస్ నాయకుడు బస్ యాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ మీద అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సంవత్సరం వర్షాలు రాకపోతేనే కరువు ఎందుకు తాండవం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. కట్టిన ప్రాజెక్టులు ఎక్కడికిపోయినాయని, భూగర్భ జలాలు పెరిగాయని గొప్పలు చెప్పి ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ కట్టిన ప్రాజెక్టులు ఎందుకు బీటలు పారినాయని ఆయన అడిగారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నిలువునా మోసం చేశారని, ఇస్తా అన్న ఉద్యోగాలు, నల్ల ధనం వెనక్కి తెప్పించి పేదల బ్యాంకు ఖాతాలో వేస్తా అన్న 15 లక్షల రూపాయలు ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో పార్టీ కోసం పని చయడానికి క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 5 నెలలు పూర్తి కాకుండానే, మంజూరు చేసిన నిధులు, శంకుస్థాపనలు 10 వేల కోట్ల పైమాటే అని, 75 సంవత్సరాలుగా జరుగని అభివృద్ధి కేవలం 5 నెలలకే పురుడు పోసుకుంది అంటే రేవంత్ రెడ్డికి మన మహబూబ్ నగర్ జిల్లాపైన ప్రత్యేక అభిమానం ఉందని ఆయన స్పష్టం చేశారు. మన మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, ఎపి మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, బురుజు సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల కేంద్ర కార్యాలయాన్ని బుధవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, ఎపి మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు రాములు, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకులు నవనీత , ఆజ్మత్ ఆలి తదితరులు పాల్గొన్నారు

కౌటిల్యాలో దువ్వూరి పుస్తకావిష్కరణ

పటాన్చెరువు ఏప్రిల్ 24(జనం సాక్షి)

కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ బుధవారం డాక్టర్ దువ్వూరి సుబ్బారావు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. పూర్వ భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్, కౌటిల్యాలోని విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ సుబ్బారావు 'జస్ట్ ఎ మెర్సెనరీ? నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పేరుతో ఆంగ్లంలో పుస్తకాన్ని రచించారు. డాక్టర్ సుబ్బారావు ఐదేళ్ల (2008-13) పాటు భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ గా పనిచేశారు. అంతకు ముందు, ఆయన భారత ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శిగా (2007-08), ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (2005-07) కార్యదర్శి వంటి గౌరవనీయమైన పదవులను నిర్వహించారు. ఈ పుస్తకం డాక్టర్ సుబ్బారావు అసాధారణ కెరీర్ కు సంబంధించిన ఆకర్షణీయమైన, శ్రద్ధాసక్తులతో కూడిన కథనాన్ని అందించడమే గాక, యువ నిపుణులకు వారి సొంత వృత్తిలో రాణించడానికి మార్గనిర్దేశనం చేసేలా, యువతను ప్రేరేపించేలా ఉంది. వివిధ శాఖలలో పలు హోదాలలో ఆయన చేసిన సుదీర్ఘ ప్రయాణం నుంచి పాఠాలు నేర్చుకోవడంతో పాటు ప్రారంభ జిల్లా-స్థాయి నియామకాల నుంచి భారతదేశ బ్యూరోక్రాటిక్ ఫ్రేమ్ వర్క్ వరకు జరిగిన పరిణామ క్రమం, పౌర సేవల్లో లింగ సమానత్వం వంటి పలు ఆసక్తికర అంశాలను సృజిస్తూ సాగింది. చివరగా, తన తల్లికి రాసిన లేఖను ఈ పుస్తకంలో అచ్చు వేయడంతో పాటు, దానిని డాక్టర్ సుబ్బారావు స్వయంగా చదివి వినిపించడం అందరినీ కదిలింపజేసింది. రచయిత డాక్టర్ సుబ్బారావుతో సంభాషణనను కౌటిల్యాలోని విజిటింగ్ ఫ్యాకల్టీ, ఇండిపెండెంట్, మల్టీమీడియా జర్నలిస్టు స్మితా శర్మ నేర్పుగా నిర్వహించగా, కౌటిల్యా ప్రోగ్రామ్ మేనేజర్ శివంగి శర్మ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ సుబ్బారావుని అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 24 (జనంసాక్షి)

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి అభినందించారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గురువులకు సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పి యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్24(జనం సాక్షి):

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాలు, స్విమ్మింగ్ పూల్‌ల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రజలు అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా కావాలి కానీ విషాదం కాకూడదు అని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ అన్నారు. ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రులు లేదా ట్రైనర్ల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే

- దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మోడీ మళ్ళీ ప్రధాని కావాలి
- మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలంటే నన్ను ఆదరించి గెలిపించండి
- మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (జనం సాక్షి)

అధికారం కోసం ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేడయం కాంగ్రెస్‌కు అలవాటేనని కాంగ్రెస్ హామీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియోలను మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ విలేకరులకు చూపించారు. జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు మాట్లాడిన మాటలకు ఈరోజు చేస్తున్న చేతలకు పొంతనలేదని , కాంగ్రెస్ ఇలాంటి జూట మాటలు చెప్పి రాజకీయాలు చేస్తుందని ఎద్దేవా చేశారు . ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. డిసెంబర్ 9 తర్వాత రైతు రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకు భృతి, యువతకు నిరుద్యోగ భృతి , రైతులకు బోనస్ ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలలో నమ్మకాన్ని కోల్పోయింద, కాంగ్రెస్ పని ఇక అయిపోయిందన్నారు. కాంగ్రెస్ దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించాలని చూస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు ఓటమి భయం పట్టుకుందని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే ఆరుసార్లు వచ్చారన్నారు. జిల్లాకు వచ్చినప్పుడు చేస్తున్న అభివృద్ధి గురించి చెప్పకుండా హామీలు ఎందుకు అమలు చేయడం లేదో చెప్పకుండా కేవలం తనపై నోటికి వచ్చినట్లు మాట్లాడడం , ఆయన చెంచాలతో మాట్లాడించడానికే సమ యం గడిపేస్తున్నారు. ఓటమి భయంతోనే నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఇన్నేళ్లుగా ప్రజా ప్రతినిధిగా ఉంటూ మహబూబ్నగర్ జిల్లాకు ఏం చేశారో చెప్పాలని , మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే బావోజి గుడికి ఏనడిన వెళ్లేవా అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని, యధా రాజా తథా ప్రజా అన్నట్లు రేవంత్ రెడ్డి కోటరీ మొత్తం తనను తిట్టడం పనిగా పెట్టుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని నరేంద్ర మోడీ ప్రధాని కావాలని, మహబూబ్ నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి తమను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లా, మండల స్థాయి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌లో బిఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్, బిజెపిల నాయకులు కాంగ్రెస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మున్నూరు రవి, పటేల్ వెంకటేష్ ముదిరాజ్, వారి అనుచరులతో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

ఈనెల 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 24(జనం సాక్షి)

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ వెల్లడించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ ప్రతినిధులతో ఓటర్ స్లిప్ ల పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుంచి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ జరగుతుందని, ఇందుకు అందరూ సహకరించాలని తెలిపారు. వారం రోజుల పాటు బీఎల్‌వోల ద్వారా స్లిప్పుల పంపిణీ ప్రక్రియ చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్ స్లిపుల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తామన్నారు. ఎన్నికల్లో అందరూ నియమ, నిబంధనలు పాటించి సహకరించాలని తెలియజేసారు. సమావేశంలో ఆర్‌డీఓ పద్మావతి, ఫిషరీస్ అధికారి ముత్యాలప్ప, బీజేపీ ప్రతినిధి ప్రవీణ్, బీఆర్ఎస్ ప్రతినిధి జమీల్, కాంగ్రెస్ ప్రతినిధి వేణ చారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్24(జనం సాక్షి):

ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు పెంచి ఇవ్వాలి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణపేట మండలంలోని శాసన్ పల్లి, పేరపళ, గ్రామాలలో ఉపాధి కూలీ పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు రోజు 600 రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు, ఉపాధి కూలీలకు మంచినీటి వసతి కల్పించాలి టెంట్లు వేయాలి కూలీలకు గడ్డపారాలు గంపలు పారలు వైద్యం కిట్టు కల్పించాలి భూమిలేని ఉపాధి కూలీలకు మూడు ఎకరాల భూమి కలిగిన నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలి, ఉపాధి పని ప్రదేశాలలో కూలీలు మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలి. ఉపాధి కూలీలకు కాళ్లు చేతులు పని ప్రదేశాలలో విరిగినచో వాళ్లకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు ప్రభుత్వం ఇవ్వాలి ఆరు నెలలు పెండింగ్ లో ఉన్న డబ్బులను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఉపాధ్యక్షులు వెంకట్ రాములు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బి నరసింహులు , హనుమంతు, అశోక్, లక్ష్మయ్య, వెంకటమ్మ, లక్ష్మమ్మ, మణెమ్మ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల అభివృద్ధే అర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యం

ప్రచారంలో దూసుకెళుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 24 (జనం సాక్షి)

బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి అర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా వెంకటాంపల్లి, మహ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాలలో బిఆరెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి.పి కృష్ణ నాయక్,మండల ఇంచార్జి నందిమల్ల అశోక్, పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, జడ్పిటిసి సామ్యా నాయక్ మాట్లాడుతూ దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల అభివృద్ధే అర్.యస్.ప్రవీణ్ కుమార్ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే కెసిఆర్ ఆశీర్వదించి పంపిన ప్రవీణ్ కుమార్‌నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మల్లు రవి రెండు సార్లు ఎంపిగా పనిచేసి అభివృద్ధి మరచి పైరవీలకు పరిమితం అయ్యారన్నారు. పోతిగంటి.రాములు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి బిజెపి పార్టీలోకి వెళ్లారని ప్రజల సంక్షేమం విస్మరించి తన కొడుకు భరత్ ప్రసాద్ సంక్షేమం కోసం మాత్రమే పార్టీ మారారని 5ఏండ్లు ఎంపీగా పనిచేసి పార్లమెంట్లో ఆరు ప్రశ్నలు అడిగి ప్రజలకు ద్రోహం చేశారన్నారు. అందుకే విద్యావంతుడు, మేధావి అయిన అర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా నిలిచి మన ప్రాంత అభివృద్ధికి తొడుపడదామన్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

స్త్రీల వివక్ష నిర్మూలనకు ఒప్పందం సదస్సు

స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యూనిసెఫ్ (UNICEF) కూడా 'సిడా' నిబంధనలను అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. 'సిడా' అంతర్జాతీయ ఒప్పందం నిబంధనలకి ప్రచారం కల్పించడమేకాక, ఆ నిబంధనలకి మన చట్టాలకి, అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకి మధ్యనున్న తేడాలు, అంతరాలను తెలుసుకోవడమే ఈ అధ్యయన ముఖ్యోద్దేశం.

రాష్ట్రంలో ఆడపిల్లలు, ఎదిగే ఆడపిల్లలు, స్త్రీలకు సంబంధించి అమలులో ఉన్న చట్టాలను సమీక్షించడం. ఈ చట్టాలతో సాధికారత, స్వశక్తి, అభివృద్ధి, సంక్షేమం ఎంతవరకు సాధ్యం అని పరిశీలించడం. రాష్ట్రంలో ఆడపిల్లలు, ఎదిగే యువతుల, స్త్రీల అభివృద్ధికి సంబంధించి అమలవుతున్న కార్యక్రమాలతో పాటు, చట్టాల అమలుపై విశ్లేషణ. పై రెండు అంశాలను 'సిడా' సంబంధిత నిబంధనలతో కలిపి పరిశీలించి చర్చించడం.

'సిడా'కి మన చట్టాలు/కార్యక్రమాలకి మధ్య అంతరాలు ఉన్నపుడు, వాటిని దూరం చేయడానికి, చట్టాలలో, వాటి అమలులో ఉన్న లొసుగులను తొలగించడానికి సూచనలు చేయడం. అత్యంత దయనీయమైన నిస్సహాయ వర్గాలైన స్త్రీల, పిల్లల పరిస్థితి మెరుగుపరచడానికి 'సిడా', 'సిఆర్సి' ఎట్లా ఉపయోగించవచ్చో సిఫార్సు చేయడం.

సాంఘిక పరిస్థితులను/నిర్మాణాలను, న్యాయవ్యవస్థను విడివిడిగా చూడరాదనే ఆలోచనతో ఈ అధ్యయనం ప్రారంభమైంది. స్త్రీల సమస్యలకు పరిష్కారాలు కేవలం న్యాయవ్యవస్థ నుంచి రాగలవని మేము భావించట్లేదు. ఎన్నో సాంఘిక సంబంధాల చట్రాలలో ఉన్న స్త్రీల జీవితాలకి, కేవలం వారికి అనుకూలంగా చట్టాలు చేసినంత మాత్రాన న్యాయం జరుగుతుందని అనుకోవడం మన అపోహ. అట్లాగే, ఉన్న జెండర్ న్యాయచట్టాలను అమలు పరిస్తే సమస్య పరిష్కారం అవుతుందనుకోవడంలో అర్థం లేదు. కాబట్టి చట్టాలని, న్యాయవ్యవస్థని ఉపయోగించే స్త్రీల విభిన్న సమస్యలను పరిష్కరించడం మన ముందున్న పనిలో ఒక భాగం మాత్రమే. స్త్రీల స్వావలంబనకు న్యాయశాసనాలు ఒక శక్తివంతమైన మార్గమే అయినప్పటికీ, చట్టాల పరిమితిని గుర్తించడం అవసరం. సమాజాన్ని సంపూర్ణంగా మార్చడానికి, అట్టడుగున ఉన్న స్త్రీల పరిస్థితిని మెరుగుపరచడానికి చట్టాలు మాత్రమే సరిపోవు.

స్త్రీల పట్ల అన్ని విధాల వివక్ష నిర్మూలనకు ఒప్పందం సదస్సు CEDAW

CEDAW ఒక శక్తివంతమైన అంతర్జాతీయ ఒప్పందంగా 1981 సెప్టెంబర్ 3న అమలులోకి వచ్చింది. అయితే ఇందులో పౌష్టికాహారం, స్వతంత్రంగా జీవించే స్త్రీలు (స్త్రీలు నిర్వహించే కుటుంబాలు), నిస్సహాయ స్త్రీలు, సమాజం అంచుల్లోకి నెట్టివేయబడ్డ సమూహాలు, వర్గాలలోని స్త్రీలపై హింస మొదలైన అంశాలపై నిబంధనలు లేకపోయినా, తర్వాత సంవత్సరాల్లో చేసిన తీర్మానాలు ఈ అంశాలను కూడా CEDAWలో చేర్చాయి.

లింగ ఆధారంగా కనబరిచే వ్యత్యాసాన్ని, వేసే వెలిని, విధించే ఆంక్షలను "స్త్రీలపట్ల వివక్ష"గా ఈ ఒప్పందం అర్థం చేసుకుంటుంది. స్త్రీ, పురుష సమానత్వం ఆధారంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పౌర తదితర రంగాల్లో, (వివాహ హోదాతో నిమిత్తం లేకుండా) ప్రాథమిక మానవహక్కులు అనుభవించకుండా, గుర్తింపు పొందకుండా చేసే పరిస్థితులకు ఈ లింగ వివక్ష కారణమవుతున్నది.

స్త్రీల పట్ల అన్నివిధాల వివక్షను ఖండించడం, వివక్ష నిర్మూలనకు

వెనువెంటనే సరియైన విధానాన్ని అవలంబించడం, విధానం సత్వర అమలుకు అన్ని సముచిత చర్యలు తీసుకోవడం రాజ్యాల/ప్రభుత్వాల బాధ్యత. ఈ లక్ష్యసాధనకు రాజ్యాలు/ప్రభుత్వాలు కింద వివరించిన పనులు చేయాలి.

రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో పాటు ఇతర అన్ని రంగాలలో స్త్రీల అభివృద్ధికి, పురోగతికి శాసనాలు చేయడానికి రాజ్యాలు/ప్రభుత్వాలు ముందుకు రావాలి. పురుషులతో సమానంగా స్త్రీలు మానవ హక్కులను అనుభవించాలంటే ఇది తప్పనిసరి. 'స్త్రీల అభివృద్ధి' అనే విభాగాలు చేర్చి, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కూడా ఎన్నో ప్రాజెక్టులు చేస్తున్నారు. ఐతే వీరెవరూ కూడా ఇంట్లో, బయట సమాజంలో స్త్రీలకున్న అవకాశాలు ఏమిటి, వాటిని మార్చే ఉపాయాలేమిటి అని మాత్రం చర్చించరు. అసమానమైన కుటుంబ నిర్మాణాన్ని గురించి చర్చించకుండా, స్త్రీలు తమ హక్కులను ఉపయోగించుకునేందుకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేయూత నందించలేవు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి చుట్టూ అల్లుకునే పోరాటాలను వాటికవసరమయే చోటును ఈ ప్రాజెక్టులు కల్పించగలవు. అయితే స్త్రీలకు అందుబాటులో ఉండే సేవలు, సదుపాయాల విస్తృతిని పెంచడమేకాక, వాటిని సమూలంగా మార్చాలి. అయితే ఈ మార్పు కేంద్రీకృతమై ఉండక, "స్వావలంబన" స్వాతంత్ర్యాలను ప్రోత్సహించాలి.

స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని త్వరితగతిన సాధించేందుకు రాజ్యాలు, ప్రభుత్వాలు తాత్కాలిక ప్రాతిపదికపై ప్రత్యేక చర్యలు తీసుకున్నప్పుడు ఆ చర్యలను వివక్ష పూరితమైనవిగా భావించరాదు. స్త్రీ పురుషులకు వేర్వేరు ప్రమాణాలను అసమాన స్థాయిలో నెలకొల్పడానికి ఇది దారితీయరాదు. సమానత్వాన్ని సాధించిన తరువాత ఈ చర్యలను ఉపసంహరించాలి.

స్త్రీ పురుషులలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే భావనపై, స్త్రీ పురుషుల మూసపాత్రలపై ఆధారపడిన ఆచార వ్యవహారాలను, పక్షపాత ధోరణులను తొలగించాలంటే స్త్రీ పురుషుల నడవడిని శాసిస్తున్న సాంఘిక, సాంస్కృతిక చట్రాలను మార్చాలి. స్త్రీ శరీరాలతో చేసే అన్ని వర్తక వ్యాపారాలను, వ్యభిచారాన్ని నిలిపివేసేందుకు రాజ్యాలు/ప్రభుత్వాలు శాసనాలు చేయడంతోపాటు అన్ని చర్యలు తీసుకోవాలి.

వివిధ కేంద్ర రాష్ట్ర చట్టాలు, భారతీయ శిక్షా స్మృతి వ్యభిచారాన్ని నిషేధించవు. స్త్రీలు, పిల్లల వ్యాపారాన్ని మాత్రమే, నిషేధించాయి. అనైతిక వ్యాపార (నిరోధక) చట్టం, స్త్రీలను తప్ప ఇతర రేపటి సంచికలో

'శాంతి' వీరి ప్రాణమంత్రం

ఇవాళ మీరు సాధించిన ఈ విజయం ప్రపంచంలో శాంతి, న్యాయం, సమానత్వాల కోసం పరిశ్రమిస్తున్న అనేకానేక మంది మహిళలకు స్ఫూర్తిదాయకం' జోడీ విలియమ్స్ (1992 నాటి నోబెల్ పురస్కార గ్రహీత)

లైబీరియా అధ్యక్షురాలు ఎలెన్ జాన్సన్ సర్లీఫ్, లైబీరియా శాంతి ఉద్యమ కార్యకర్త లేమా బోవీ, యెమెన్ ప్రతిపక్షనేత తవక్కుల్ కర్మన్‌లకు అత్యున్నత నోబెల్ శాంతి బహుమతి లభించిన సందర్భంగా గతంలో నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలైన జోడీ విలియమ్స్, షిరిన్ ఎబదీ, మైరీడ్ మాగురీ, రిగోబెర్టా మెంచూ తమ్‌లు పంపిన అభినందన లేఖలో జోడీ వెలిబుచ్చిన అభిప్రాయమిది.

నూట పదేళ్ళ నోబెల్ బహుమతుల ప్రస్థానంలో కేవలం 43 మంది మహిళలు మాత్రమే ఈ అత్యున్నత పురస్కారాన్ని పొందగలిగారు. మహిళలు నోబెల్ బహుమతిని గెలుచుకున్న ప్రతి సందర్భంలోనూ ఒకటే మాట వినాల్సి వస్తోంది. 'ఇదంతా రాజకీయమే!' ఇవాళ ఈ ఏటి నోబెల్ శాంతి పురస్కారాన్ని ముగ్గురు మహిళలు పంచుకున్న సందర్భంలో కూడా మనకు ఈ మాట యథావిధిగానే వినిపించింది. 'ఒక పురుషుడు విజేత అయితే అతణ్ణి పుట్టుకతోనే నాయకత్వపు లక్షణాల్ని పుణికిపుచ్చు కున్న వ్యక్తిగా శ్లాఘించే ఈ సమాజం నేటికీ ఒక మహిళను విజేతగా గుర్తించాల్సి వస్తే అదేదో అసహజ పరిణామం కిందనే భావిస్తుంది' అన్న మార్గరెట్ అట్‌వుడ్ మాటల్ని మళ్ళీ మళ్ళీ మననం చేసుకోవాల్సిందే. మనసును ముల్లులా తొలిచే ఇలాంటి ప్రేలాపనల్ని పక్కనబెడితే, ఇది నిజంగా అందరం ఆనందించాల్సిన సందర్భం. ఎందుకంటే ఈసారి నోబెల్ శాంతి పురస్కారం, 'మహిళల భద్రత కోసం, మహిళల హక్కుల కోసం' కేవలం మహిళలు మాత్రమే చేయగలిగిన అహింసాయుత పోరాటాన్ని వరించింది కాబట్టి. శాంతి కోసం, మనకోసం, మన క్షేమం కోసం ఉద్యమించిన మన కాలపు ముగ్గురు యోధుల గురించిన కాసిని మాటలు పంచుకుందాం.

ఉక్కుమహిళ

ఎలెన్ జాన్సన్ సర్లీఫ్ (67)ని లైబీరియా ప్రజాస్వామిక ఉద్యమకారులందరూ ప్రేమగా 'ఉక్కుమహిళ' అని సంబోధిస్తుంటారు. 'మీ కలలు మిమ్మల్ని భయపెట్టలేదంటే, 'అవి గొప్ప కలలేమీ కావు' అంటారు ఎలెన్. రమారమి ముప్ఫై ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో ఆమె ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొన్నారు. 'నేను పుట్టినపుడు ఒక వృద్ధుడు మా అమ్మని పరామర్శించి, నన్ను ఆశీర్వదించడానికి వచ్చాడు. మేము నివసించే మోన్రోవియాలో ఇది ఆచారం. ఊయల్లో కాళ్ళూ, చేతులూ ఊపుతూ కేరింతలు కొడుతున్న నన్ను చూసి అతను సంభ్రమాశ్చర్యాలతో, మార్తా (మా అమ్మ) నీ బిడ్డ ఈ దేశాన్ని ఏలుతుంది అన్నాడట. మా అమ్మ, అక్కాచెల్లెళ్ళు నన్ను చాలాసార్లు ఈ కథ చెప్పి ఏడిపిస్తుంటారు. మోన్రోవియాలో పిల్లలందరూ బడికెళ్ళే వయసులో నేను నా పదిహేడో ఏట పెళ్ళి చేసుకుని, మొగుడి చేతిలో చావుదెబ్బలు తింటున్నపుడు మా అమ్మ ఆనాటి వృద్ధుని మాటల్ని తలచుకుని దిగులు పడేది. చదువుకోసం, జీవితంకోసం నేను నాభర్తనుంచి విడాకుల్ని పొందడానికి పోరాడాను. విముక్తి పొందిన తరువాత ఒక చదువుకున్న మహిళగా సమాజంలో అడుగుపెట్టినపుడు, ముఖ్యంగా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించినపుడు అమెరికా-లైబీరియన్‌గా నా పుట్టుకే వివాదాస్పదమైనప్పుడు, జైళ్ళ పాలైనపుడు, ప్రవాసాలకు పరుగులు పెట్టినపుడు కూడా మా అమ్మ ఆ వృద్ధుని జోస్యాన్ని తలచుకుని విచారించేది' అంటారు ఎలెన్.

లైబీరియాలో సైనిక నియంత శామ్యూల్ డో అరాచక పాలనకు వ్యతిరేకంగా 1980ల్లో చార్లెస్ టేలర్‌తో కలిసి ఉద్యమించినపుడు ఎలెన్ కారాగారవాసాన్ని అనుభవించారు. అదే చార్లెస్ టేలర్ అధ్యక్షునిగా దేశాన్ని పాలించి, యుద్ధనేరస్తునిగా చరిత్రపుటల్లోకెక్కిన తరువాత, అతడిని సమర్థించిన నేరానికిగాను ప్రజల దృష్టిలో 'ముప్ఫై ఏళ్ల వరకు ఏ పదవినీ చేబట్టకుండా నిరోధించాల్సిన రాజకీయనేతల జాబితా'లో ఆమె పేరు కూడా చేరింది. ఇలాంటి సంక్షోభం కూడా ఎలెన్ ఉక్కు సంకల్పాన్ని ఎంతమాత్రం దెబ్బతీయలేదు. ముప్ఫైఏళ్ల రాజకీయ చరిత్ర కలిగి ఉన్నప్పటికీ సొంత పార్టీలోనే ఆమెను 'బామ్మ'ని చేసి, మూల కూర్చోబెట్టే ప్రయత్నం జరిగింది. ప్రతిపక్ష ప్రభుత్వాలు వేధింపులకు పాల్పడినప్పుడు ఎలెన్ రెండుసార్లు దేశాన్ని విడిచి, ప్రవాసబాట పట్టాల్సి వచ్చింది. ఇన్ని సవాళ్ళ మధ్య కూడా గమ్యం వైపు ఆమె సాగించిన ప్రయాణం ఆగిపోలేదు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ఆఫ్రికా డైరెక్టర్‌కి ఆర్థికమంత్రిగా ఆమె 1970ల్లో పనిచేశారు. అంతఃకలహాలతో నిరంతర యుద్ధభూమిగా మారిన లైబీరియా ఆర్థికపరిస్థితి పూర్తిగా అస్థవ్యస్తమైన దశలో ఆమె దేశాధ్యక్ష పదవిని చేబట్టారు. ఆఫ్రికా ఖండంలో ప్రజాస్వామిక పద్ధతిలో ఒక దేశానికి అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి మహిళ ఎలెన్. అప్పటికీ లైబీరియా సమాజం ఒక మహిళను అధ్యక్ష పదవిలో ఊహించుకోలేని స్థితిలోనే ఉంది. 'ఇప్పటి స్థితిని ఎదుర్కొని తిరుగుబాటు దారుల్ని దారికి తేవాలంటే అది ఒక మగవాడి వల్లనే సాధ్యమవుతుంది కానీ, ఒక స్త్రీవల్ల సాధ్యం కాదు' అని విద్యావేత్తలైన వ్యక్తులే వ్యాఖ్యానించే పరిస్థితిలో ఎలెన్ లైబీరియాని ఒక శాంతి ధామంగా మార్చే బాధ్యతని భుజాలకెత్తుకున్నారు. ప్రభుత్వ భూసంస్కరణల సమాఖ్య అధ్యక్షురాలిగా 2003లో పనిచేసిన సమయంలో ఆమె భూసంస్కరణల్ని సమర్థవంతంగా అమలు చేశారు. విలియం టోల్బెర్ట్, విలియం టబ్మాన్‌ల ప్రభుత్వాల్లో ఆమె ఆర్థిక మంత్రిగా వ్యవహరించారు. ప్రపంచ బ్యాంకులో కూడా ఎలెన్ పనిచేశారు. పధ్నాలుగేళ్ళ అంతఃకలహాలతో విద్యుత్, ప్రజాపంపిణీ, తదితర వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నమైన లైబీరియాకి కోట్లాది రూపాయల ఆర్థిక రుణభారం నుంచి విముక్తి కల్పించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించిన ఎలెన్ విదేశీ పెట్టుబడులకు మార్గం

ఆర్కేపురంలో బీజేపీ శ్రేణులు ప్రచారం

ఇంటి ఇంటి ప్రచారంలో కేవీఆర్ సతీమణి సంగీతారెడ్డి

కొండాను ఆశీర్వదించాలన్న అందెల

మహేశ్వరం, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మేజార్టీ ఇవ్వాలని ఆయన సతీమణి సంగీతారెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించా రు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ లో కేవీఆర్ గెలుపు ఖాయమైందన్నారు. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఆర్కేపురం డివిజన్ మరోసారి ఆశీర్వాదించాలని గడప గడపకు ప్రచారం చేశారు శ్రీరాములు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్ట ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొట్టం వెంకటేష్ మహిళా మోర్చా నాయకురాళ్లు కరుణ, శిల్పారెడ్డి, సుమ, షకీరా సహా పలువురు బీజేపీ, బీజేవైఎం సహా మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మోమిన్ పేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోమిన్ పేట ఏప్రిల్ 24 (జనం సాక్షి) : రైతులు పండించిన జొన్నలను కొనుగోలు చేస్తామని మోమిన్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి సీఈవో శేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం మార్నింగ్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఆయన కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన జొన్నలను తమ కార్యాలయంలో అమ్ముకోవచ్చని రైతులకు తెలిపారు. ఈ జొన్నల తెలుగు కేంద్రాన్ని మార్క్ఫెడ్ వారి ఆధ్వర్యంలో నాణ్యమైన జొన్నలను కొనుగోలు చేస్తామని అన్నారు. మంచి నాణ్యమైన జొన్నలకు ప్రభుత్వం ద్వారా 3180 రూపాయలను కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు. నాణ్యమైన జనులు మట్టి పెల్లలు రాళ్లు. దెబ్బతిన్న రంగు మారిన ధాన్యాలు కృంగిపోయిన ధాన్యాలను ఉండకుండా చూసుకోవాలి ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మార్కెట్కు జొన్నలు తెచ్చినవారు వారి వెంట మండల వ్యవసాయ అధికారి నుండి జొన్న పంట సాగు ధ్రువీకరణ పత్రం పత్రం. పట్టా పాస్ బుక్ జిరాక్స్. ఆధార్ కార్డు జిరాక్స్. బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ తో పాటు సరియైన ఫోన్ నెంబర్ను అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఇవన్నీ ఇచ్చిన వారికి ఆన్లైన్లో రైతులకు నేరుగా అకౌంట్లో నగదు బదులు చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు రవికుమార్ బాలయ్య మహమూద్ మహేందర్ రెడ్డి . ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రాగిడి గెలుపు... మల్కాజిగిరికి మలుపు

ర్యాలీగా బయలుదేరిన బీఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు

జవహర్ నగర్, ఏప్రిల్ 24, జనం సాక్షి : రాగిడి గెలుపు మల్కాజిగిరికి మలుపులాంటిదని, బీఆర్ఎస్ పార్టీ పునాది స్థాయిలో బలంగా ఉందని జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ జవహర్ నగర్ ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రకాష్ అన్నారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ని పురస్కరించుకొని బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ 21 వ, డివిజన్ ఇంచార్జి ప్రకాష్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ నుంచి మేడ్చల్ కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు చిహ్నంగా నిలుస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామ 'సహాయానికే' ఖమ్మం సీటు

- తుది జాబితా వెల్లడించిన కాంగ్రెస్ అధిష్టానం
- నెగ్గిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంతం!

ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిత్వంపై కొనసాగిన ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. మంత్రి పొంగులేటి వియ్యంకుడు రామసహాయం రఘురామరెడ్డికే అధిష్టానం టికెట్ ఖరారుచేసింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల తుది జాబితా బుధ వారం విడుదల చేయగా.. అందులో రామసహాయం రఘురాంరెడ్డి పేరు ఉండటంతో మంత్రి పొంగులేటి అనుచరులు, రఘురాంరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తంచేశారు.

మంగళవారం రోజున రాఘురామరెడ్డి తరుపున నామినేషన్ వేస్తున్న బంధువులు

రామసహాయం రఘురాం రెడ్డి 1961, డిసెంబర్ 19న రామ సహాయం సురేందర్ రెడ్డి, జయమాల దంపతులకు హైదరాబాద్‌లో జన్మించారు. వారి స్వగ్రామం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ. హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో బీకామ్, అనంతరం పీజీ డిప్లొమా విద్యను అభ్యసించారు. వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి ఖమ్మంలోనే పుట్టి పెరిగారు. రామసహాయం రఘురాంరెడ్డి తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, వరంగల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎంపీగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి సురేందర్ రెడ్డి స్ఫూర్తితో ఒక వైపు వ్యాపారాలు చేస్తూనే.. 1985 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావులతో వీరి కుటుంబానికి సాన్నిహిత్యం ఉండేది. 1985లో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, 1989, 1991లో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలకు, వరంగల్ లోక్‌సభకు ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. 2014లో పాలకుర్తి, 2018లో పాలేరు నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ దక్కలేదు. రఘురాం రెడ్డి 2011-2013లో హైదరాబాద్ క్రికెట్ అసోసియే షన్ (హెచ్‌సీఏ) ప్యాటరన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ వైస్ చైర్మన్‌గా, హైదరాబాద్ రేస్ క్లబ్‌లో బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

మంత్రి, సినీ హీరో వియ్యంకులు

రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు కాగా వారిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితను, చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివా స రెడ్డి కుమార్తె సప్ని రెడ్డిని వివాహం చేసుకున్నారు.

పేరులోనే 'సహాయం'.. సేవా కుటుంబం

రఘురాం రెడ్డితో పాటు వారి తాతముత్తాతలు సేవాదృక్పథ కుటుంబానికి చెందిన వారు. మరిపెడ- బంగ్లాలో ప్రస్తుత ప్రభు త్వ కార్యాలయాలుగా కొనసాగుతున్న మార్కెట్ యార్డు, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీసీ బస్టాండ్, పీహెచ్‌సీలు, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలు, టిటిడి కల్యాణ మండపాలకు దశాబ్దాల కాలం కిందటే ఉచితంగా స్థలాలను కేటాయించారు. వరంగల్‌లో రెడ్డి ఉమెన్స్ హాస్టల్ నిర్మించారు. అనేక ప్రాంతాల్లో రామాలయాలను, శివాలయాలను, వేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారు. వారి స్వగ్రామమైన కూసుమంచి మండలం చేగొమ్మలో వారి ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం ఉచితంగా ఇచ్చారు. పీహెచ్‌సీ, చేగొమ్మ హరిజన కాలనీకి కూడా స్థలాలను ఉచితంగా అందజేసింది రఘురాం రెడ్డి కుటుంబీకులే కావడం విశేషం.

ఈటల రాజేందర్‌ను గెలిపించాలి

ఈస్ట్ గాంధీనగర్‌లో చైర్మన్ చంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం

కీసర, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : మోదీని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిని చేయడానికి మల్కాజిగిరి నుండి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని చైర్మన్ చంద్రారెడ్డి కోరారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్ లో చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నార్సింగిలో ప్లాస్టిక్ వినియోగంపై భారీ జరిమానాలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ టి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపాలిటీలో రెండు టీంలుగా చేస్తూ ప్లాస్టిక్ రైడింగ్ నిర్వహించారు. బుధవారం రెండు టీంలు కలిసి 25 కేజీల ప్లాస్టిక్ను, 13 షాపులకు జరిమాన గారూ. 25వేలు విధించారు. ఇందులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు బి. సురేష్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ బి. రాము, ఫీల్డ్ అసిస్టెంట్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పి గణేష్ శ్యామ్ గౌడ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, జవాన్లు వంశీ, జనార్దన్ రెడ్డి, మహిపాల్, రవి, శ్రీనివాస్, రంజాన్, పాషా పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 ఏప్రిల్ 2024
తెలంగాణ

నల్గొండ పార్లమెంటుకు ఆరో రోజు
22 మంది అభ్యర్థులు 28 నామినేషన్లు

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 24,(జనంసాక్షి) : నామినేషన్ల ప్రక్రియలో భాగం గా ఆరవ రోజైన బుధవారం నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం22 మంది అభ్యర్థులు 28 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీల వారీగా వారి వివరాలు..బి ఆర్ ఎస్ పార్టీ తరఫున కంచర్ల కృష్ణారెడ్డి 2 సెట్లు, బిజెపి తరఫున నూకల నరసింహారెడ్డి 2 సెట్లు,బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరఫున 1సెట్, కాంగ్రెస్ పార్టీ తరఫున రఘువీర్ కుందూ రు 3 సెట్లు,కాంగ్రెస్ పార్టీ తరఫున కుందూరు జానారెడ్డి 2సెట్లు, ధర్మసమాజ్ పార్టీ తరఫున తలారి రాంబాబు 1సెట్,బహుజన్ సమాజ్ పార్టీ తరఫున విరిగినేని అంజయ్య 1సెట్,తెలంగాణ సకల జనుల పార్టీ తరఫున నందిపాటి జానయ్య 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు.నేషనల్ పీపుల్స్ పార్టీ తరఫున చిలుక రామ్ బాబు1సెట్,స్వతంత్ర అభ్యర్థులు.. శిరసాల శ్రీనయ్య 1 సెట్, అఖిల్ సంపంగి 1సెట్, పాలకూరి రమాదేవి 1సెట్, పాలకూరి రవి 1 సెట్, గోలి సైదులు 1సెట్, పోతుల యాదగిరి1సెట్, పోతుల ప్రార్థన 1సెట్, కుందారపు శ్రీకాంత్ 2 సెట్లు, గంగిరెడ్డి కోటిరెడ్డి 1సెట్,నూనె సురేష్ 1సెట్, షేక్ ఉస్మాన్ బాబా 1సెట్, ధరావత్ మోతిలాల్ 1 సెట్, అంజన పల్లి రవి1సెట్, నామినేషన్లు దాఖలు చేశారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు మీరు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, నామ నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు
మళ్లీ గెలిపించండి.. సేవ చేసుకుంటా- అందరివాడిని ఆశీర్వదించండి : నామ నాగేశ్వరరావు

ఖమ్మం ఏప్రిల్24(జనంసాక్షి) : నామినేషన్ తర్వాత కలెక్టరేట్ మీడియా పాయింట్ లో మాట్లాడిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు. మాట్లాడారు. ఖమ్మం జిల్లా రైతు బిడ్డను ..మీ వాడిని..25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను.. రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గా నామ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియా పాయింట్ లో మాట్లాడారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు ప%శీ% పంపించాలని కోరుతున్నానని తెలిపారు. తెలంగాణా బిల్లు పై మొదటి ఓటు వేసి తెలంగాణ సాధించిన దగ్గర నుంచి రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు. కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ ఇచ్చి, మీ వద్దకు పంపారు.. మళ్లీ మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం పార్లమెంటు లో కొట్లాడతానని, జిల్లా గొంతుకను వెలుగెత్తి చాటుతానని చెప్పారు. మచ్చలేని వ్యక్తిత్వం ఉన్న తనను ఎవరూ వేలెత్తి చూపించలేని తనను మళ్లీ గెలిపించి, ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఇంటి లో, ఆఫీసులో కుల, మతాలు, వర్గాల కతీతంగా అందర్నీ కలుపుకుపోయి పనులు చేశానని చెప్పారు. కేసీఆర్ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించేందుకు మంచి మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని, అందరికీ అందు బాటులో ఉండే తనను ఆశీర్వదించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారవిలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల మీద వాహనాలు నిలిపితే
కఠిన చర్యలు తప్పవు
జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 24 (జనంసాక్షి): వాహనదారులు అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు జరుగుతున్న ప్రమాదాలను చూస్తే రోడ్డుపై అడుగు పెడితే చాలు ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నదని, చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుందని సుఖవంతమైన ప్రయాణానికి, వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు, ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తేలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంట ఎన్నారని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎండాకాలం సమయంలో బారి వాహనాలు నడిపే వాహన చోదకులు ఎక్కువ దూరం పోవాల్సి వచ్చిన ప్పుడు కొంత సమయం సేదా తీర్చుకొనేందుకు రహదారు లకు మీద వాహనాలు నిలుపుతున్నారు అని,అలా నిలపడం వల్ల ప్రమాదాల జరుగుతున్నాయని, రోడ్డు మీద వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.

నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి అబ్దుల్ మాలిక్ నామినేషన్..
పేదల సంక్షేమమే బీసీవై పార్టీ ఏకైక లక్ష్యం..

కోదాడ,నవంబర్ 24 (జనంసాక్షి): భారత చైతన్య యువజన పార్టీ (బిసి వై) నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి. అబ్దుల్ మాలిక్ పాటిల్ బుధవారం సూర్యాపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాలిక్ పటేల్ మాట్లాడుతూ. ... బిసివై పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని, పేదల పక్షంగా నిలిచే పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజలు యువతకు అవకాశం ఇవ్వాలని, నేటి రాజకీయాలలో యువకుల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.గత కొన్ని ఏండ్లుగా నల్లగొండ ఎంపీలుగా పాలించిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయకుండా, కేవలం తమ రాజకీయ పబ్బం గడపడానికి మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతాన్ని వాడుకున్నారని, అటువంటి నాయకులకు ప్రజలు చరమగీతం పాడి... ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన నాలాంటి యువకుడినీ ఆశీర్వదించి పార్లమెంట్లకు పంపించాలన అన్నారు. బీసీవై పార్టీ కార్మిక, కర్షక, రైతులు,పేదల పక్షాన నిలబడేందుకు ఏర్పడిన పార్టీ అని, పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో అందరిని ఆకర్షిస్తుందన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతి సామాన్యుడికి చేరిందని ప్రజలు తమను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. గత కొంతకాలంగా కేవలం ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా చేసి ఎటువంటి అభివృద్ధి లేకుండా అవినీతి అక్రమాలకు అడ్డాగా మార్చాని, బిఆర్ఎస్, కాంగ్రెస్ , బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

కౌలు రైతులు అధైర్యపడవద్దు
రైతుల నుండి ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి వేగంగా జరగాలి
జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): కౌలు రైతులు అధైర్యపడవద్దని, ఐరిష్ తో సంబంధం లేకుండా రైతుకు వచ్చిన ఓటీపీని కౌలు రైతుకు తెలియజేయాలని, ఓటిపిని ఓపిఎంఎస్ లో అప్లోడ్ చేయడం ద్వారా కౌలురైతు ఖాతాలో మూడు రోజుల్లో డబ్బులు జమ అవుతాయని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. బుధవారం బాలెంల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా అని తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలోని రైతులు గన్ని బ్యాగులు సరిగా ఉండటం లేదని, ధాన్యాన్ని నింపేటప్పుడు అంతా కిందకు కారుతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే పౌరసరఫరాల అధికారులకు తెలిపి గన్ని బ్యాగులు మంచివి అన్ని కేంద్రాలకు అందజేయాలని ఆదేశించారు నూతనకల్, జాజిరెడ్డిగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపాల్సిందిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఏ మిల్లుకు ట్యాగ్ చేశారో ఆ మిల్లుకు ధాన్యాన్ని తరలించాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసిన రోజే మిల్లులకు రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు 109256 ఎంటిఎస్ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రిలో నాగార్జున పార్ బాయిల్డ్ ఇండస్ట్రీస్ ను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా పరిశీలించారు.మిల్లులో దిగుమతి అవుతున్న ధాన్యాన్ని పరిశీలించి, రోజువారి లక్ష్యం మేరకు మిల్లింగ్ పూర్తి చేయాలని మిల్లు యజమాని ఆంజనేయులకు తెలిపారు.ఈ సందర్భంగా మిల్లు యజమానికే ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారుగా 50వేల బస్తాలను దిగుమతి చేసుకున్నామని, 30 మంది హమాలీలు రోజుకు 6 నుంచి 8 లారీల ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నారని చెప్పారు. సీఎంఆర్ కూడా 45 శాతాన్ని పూర్తి చేయడం జరిగిందని వివరించారు.

పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా
జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెబ్ కాస్టింగ్ చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లపై బిఎస్ఎన్ఎల్, ఎస్ఎన్ఆర్ ఏజెన్సీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1201 పోలింగ్ కేంద్రాల్లో లోపల వెబ్ కాస్టింగ్, 187 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో బయట, లోపల భాగంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వెబ్ కాస్టింగ్ పనులు నిర్దేశించిన సమయానికి అందించాలని,ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు.అన్ని కేంద్రాల్లో వెబ్ కెమెరాల పర్యవేక్షణకు బిఎల్ఓ, జిపి సెక్రెటరీలకు విధులు కేటాయించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్ సిబ్బందికి ఐడి కార్డులు అందించాలని సూచించారు.ఇప్పటికే అన్ని క్రిటికల్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచామని,అలాగే సంబంధిత ఏజెన్సీ పోలింగ్ కేంద్రాల్లో పనులు చేపట్టాలని బిఎస్ఎన్ఎల్ నెట్ నిరంతరం ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారి డిపిఓ సురేష్ కుమార్, బిఎస్ఎన్ఎల్ డిఈ రవిప్రసాద్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఎస్ఎన్ఆర్ ఏజెన్సీ మహేందర్, ఈడియం గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్.జగ్జీవన్ కుమార్ ని ఘనంగా సత్కరించిన కలెక్టర్, సిపి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్24(జనంసాక్షి) బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్ కుమార్ ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు బుధవారం జిల్లా కోర్టు లోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు ప్రధాన న్యాయమూర్తి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనను ఘనంగా సత్కరించారు.

కవిత గెలుపు కోసం అందరూ కృషి చేయాలి
• జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ ఏప్రిల్ 24 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో మహబూబాబాద్ బి ఆర్ ఎస్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం అందరూ కృషి చేయాలని బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు, వారితో కలిసి కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. తొలిత బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూమహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు, అభిమానులు సమన్వయంతో కలిసికట్టుగా కృషి చేయాలని ఆమెన్నారు. బిఆర్ఎస్ కు ప్రజలే దేవుళ్ళని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతని ఆమె కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అత్యధిక ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఆమెన్నారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలని, గెలుపే లక్ష్యంగా పోరాడాలన్నారు. కెసిఆర్ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందని, కెసిఆర్ హయాంలో రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందింది అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి మిషన్ భగీరథ తాగునీరు అందిందన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, పోడియం నరేంద్ర, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గోనెల నాని, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబా, చట్టు ఆంజనేయులు, సాదిక్ పాషా, తోకల రమణ, భూక్య కృష్ణ, వల్లెపు బొబ్బిలి, పంగి సురేష్, సానికొమ్ము రామచంద్రారెడ్డి, యారం వెంకట్ రెడ్డి, టిప్పు సుల్తాన్, మూడ్ మణికంఠ, నరసింహారావు, భూక్య శ్రీను, ములకలపల్లి ప్రసాద్, శౌకత్ అలీ, రంజిత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ బస్సు కండక్టర్ యాదగిరి
ప్రయాణికురాలికి మంగళసూత్రాన్ని అందజేస్తున్న దేవరకొండ డిపో కండక్టర్ యాదగిరి

దేవరకొండ ఏప్రిల్ 24 జనం సాక్షి : ప్రయాణికురాలు బస్సులో పోగొట్టుకున్న 40,000 విలువ చేసే బంగారు మంగళసూత్రాన్ని తిరిగి ఆమెకి అప్పగించి ఓ ఆర్టీసీ కండక్టర్ నిజాయితీని చాటుకున్నాడు.ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.శారద అనే మహిళ బుధవారం హైదరాబాద్ నుంచి మాల్ వరకు ప్రయాణించిందని, బస్సు దిగిన తర్వాత రూ. 40వేలు విలువ గల మంగళ సూత్రాలు పోగొట్టుకున్న విషయం గమనించి మాల్ బస్ స్టేషన్ కంట్రోలర్ ద్వారా దేవరకొండ బస్ స్టేషన్ కు సమాచారం అందించారు. కండక్టర్ యాదగిరి బస్సులో వెతికి జాగ్రత్తగా భద్రపరిచి తిరుగు ప్రయాణంలో మాల్ బస్ స్టేషన్ లో బాధితురాలికి అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డిపో అధికారులు నిజాయితీగా విధులు నిర్వహించిన కండక్టర్ యాదగిరిని డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు , తోటి ఆర్టీసీ కార్మికులు అభినందించారు.

కెసిఆర్ బస్సును ఆపి రైతుల గోడును విన్నారు
గన్ని బ్యాగులతో ప్రదర్శన చేసిన రైతులు

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 24,(జనం సాక్షి) కేసీఆర్ బస్సును ఆపి రైతుల గోడును చూశారు.నలగొండ మండలం ఆర్జాలబాయ్ గ్రామంలోని ఐకెపి సెంటర్ లో కెసిఆర్ ముందు రైతులు గన్ని బ్యాగులతో ప్రదర్శన చేశారు. గత 20 రోజులుగా కల్లాల వద్ద వడ్లు ఉంచుకొని నిరీక్షిస్తున్నామని, ధాన్యాన్ని కొనడం లేదని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండాకాలంలో మా కోసం మీరు వచ్చారు మళ్లీ మీరే రావాలి సార్ అంటూ రైతులు కేసీఆర్ని వేడుకొని నినాదాలు చేశారు. ఇప్పటివరకు ఇంకా రైతుబంధు, 500 రూపాయలు బోనస్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, మేము పండించిన పంటను కొనడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ మళ్లీ పోరాడి సాధించుకుందాం, నీళ్లు,కరెంటు తెచ్చుకుందాం సిద్ధంగా ఉండండి మళ్లీ ఆదరించండనీ కోరారు. తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించి, రాష్ట్ర వ్యాప్త బస్ యాత్రకు శ్రీకారం లో భాగంగా బుధవారం మిర్యాలగూడ కు చేరుకున్నారు.బస్ యాత్ర కు బయల్దేరిన కేసీఆర్ కు మహిళలు మంగళ హారతులు పట్టారు. అధినేతకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నేతలు,శ్రేణులు, కార్యకర్తలు.

కెసిఆర్ కాన్వాయ్ లో ప్రమాదం..

కెసిఆర్ తెలంగాణ భవనం నుండి మిర్యాలగూడ చేపట్టిన బస్సు యాత్ర కాన్వాయ్ లో ప్రమాదంతో చేసుకుంది. నల్గొండ జిల్లా వేములపల్లి లో ఒక దానికి ఒకటి వాహనాలు తీసుకొని ఎనిమిది కార్లు స్వల్పంగా ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కెసిఆర్ బుధవారం రాత్రి సూర్యాపేటలో బస, అక్కడే రోడ్ షోలో పాల్గొని ప్రసంగిస్తారు.

kotak®
Kotak Mahindra Bank
कोटक महिंद्रा बँक

కోటక్ బ్యాంక్‌పై

ఆర్‌బీఐ కొరడా

క్రెడిట్ కార్డుల జారీ, కొత్త కస్టమర్ల చేరికపై ఆంక్షలు

ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షాకిచ్చింది. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆంక్షలు విధించింది. అలాగే కొత్తగా క్రెడిట్ కార్డుల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో లోపాలు గుర్తించిన నేపథ్యంలో బుధవారం ఆర్‌బీఐ ఈ చర్యలు చేపట్టింది. 2022, 2023 సంవత్సరాల్లో రిజర్వ్ బ్యాంక్ ఐటీ పరిశీలనలో గుర్తించిన లోపాలను సమగ్రంగా, సమయానుకూలంగా పరిష్కరించడంలో బ్యాంకు విఫలమైనందున చర్యలు అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. ఐటీ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సస్ మేనేజ్‌మెంట్, వెండార్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ అండ్ డేటా లీక్ ప్రివెన్షన్ స్ట్రాటజీ వంటి అంశాల్లో తీవ్రమైన లోపాలు గుర్తించినట్లు తన ప్రకటనలో తెలిపింది. ఐటీ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో ఆ రెండు సంవత్సరాలు మార్గదర్శకాలను పాటించలేదని ఆర్‌బీఐ పేర్కొంది. ఈనేపథ్యంలోనే కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపైనా, క్రెడిట్ కార్డుల జారీపైనా ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అయితే, ఇప్పటికే ఉన్న క్రెడిట్ కార్డుదారులకు, ఇతర కస్టమర్లకు ఎప్పటిలానే సేవలందించొచ్చని తెలిపింది. ఆర్‌బీఐ నుంచి ముందస్తు అనుమతితో బ్యాంకు.. సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. దాన్ని రిజర్వ్‌బ్యాంక్ సమీక్షించి, బ్యాంకు చేపట్టిన చర్యలపై సంతృప్తి చెందితే ఆంక్షలపై నిర్ణయం తీసుకుంటుంది. 2020లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పైనా ఆర్‌బీఐ ఈతరహా ఆంక్షలనే విధించింది. క్రెడిట్ కార్డుల జారీని నిలిపివేసింది. 2021 ఆగస్టులో ఆంక్షలు ఎత్తివేసింది. మరోవైపు ఆర్‌బీఐ తీసుకున్న తాజా నిర్ణయంతో కోటక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వ్యాపారంపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

22,400 ఎగువన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు మన మార్కెట్లను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా మెటల్ స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆఖర్లో ఐటీ షేర్లలో అమ్మకాల కారణంగా స్వల్ప లాభాలకే సూచీలు పరిమితమయ్యాయి. నిఫ్టీ 22,400 ఎగువన ముగిసింది. ఉదయం 73,957.57 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా అదే ఒరవడిని కొనసాగించింది. ఇంట్రాడేలో 73,788.61 – 74,121.61 మధ్య కదలాడింది. చివరికి 114.49 పాయింట్ల లాభంతో 73,852.94 వద్ద ముగిసింది.

టెస్లా ఎంట్రీ ఇప్పట్లో లేనట్లేనా?

మస్క్ పర్యటన లవాయిదాతో బలపడుతున్న అనుమానాలు

వాషింగ్టన్: టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత పర్యటన అర్ధంతరంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆయన రాక, దేశంలో ఆ కంపెనీ పెట్టుబడులు దాదాపు ఖాయమనే అనుకున్నారంతా. షోరూమ్‌ల కోసం స్థలాలు కూడా అన్వేషిస్తున్నారని వార్తలు రావటంతో త్వరలో మన రోడ్లపై టెస్లా కార్లు పరుగెడతాయనుకున్నారు. కానీ, మంగళవారం టెస్లా చేసిన ఓ కీలక ప్రకటనతో కంపెనీ భారత ప్రణాళికల్లో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. త్వరలో తమ తయారీ సామర్థ్యాన్ని 50 శాతం పెంచనున్నట్లు టెస్లా ప్రకటించింది. కొత్త తయారీ లైన్ల ఏర్పాటు కంటే ముందే దీన్ని చేపడతామని తెలిపింది. ప్రస్తుతం టెస్లా వార్షిక తయారీ సామర్థ్యం 30 లక్షల యూనిట్లుగా ఉంది. తాజాగా నెలకొన్న అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ఖర్చులను తగ్గిస్తూనే తయారీని పెంచడానికి ఇదే సరైన నిర్ణయంగా తాము భావిస్తున్నామని కంపెనీ తెలిపింది. టెస్లా నిర్ణయంపై స్టాక్ మార్కెట్ మదుపర్లు సానుకూలంగా స్పందించారు. ట్రేడింగ్ ముగిసిన తర్వాత ఫ్యూచర్ మార్కెట్‌లో టెస్లా షేర్ల విలువ 12 శాతం పెరిగింది. తొలి త్రైమాసికం ఫలితాల్లో కంపెనీ అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ షేర్లు పాజిటివ్‌గా ఉండడం గమనార్హం. కొత్త తయారీ లైన్ల ఏర్పాటు కంటే ముందు.. ఇప్పటికే ఉన్నవాటి సామర్థ్యం పెంచుతామని టెస్లా ప్రకటించటంతో భారత్‌లో పెట్టుబడులు ఇప్పట్లో ఉండకపోవచ్చుననే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇండియాతో పాటు మెక్సికో ప్రణాళికలను సైతం టెస్లా తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎలాన్ మస్క్ తన భారత పర్యటనను చివరి నిమిషంలో వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై మంగళవారం టెస్లాను ప్రశ్నించగా.. ఎలాంటి స్పందన రాకపోవడం గమనార్హం. అతిపెద్ద మార్కెట్లయిన చైనా, అమెరికాలో టెస్లా కార్లకు గిరాకీ గణనీయంగా పడిపోయింది. అలాగే చైనా కంపెనీల నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. దీంతో టెస్లా కొత్త పంథా అనుసరించేందుకు సిద్ధమైంది. 25,000 డాలర్లలోపు ధరతో కార్లను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. వీటిని 2025 ద్వితీయార్ధంలో అందుబాటులోకి తీసుకొస్తామని స్వయంగా మస్క్ జనవరిలో ప్రకటించారు. టెస్లా తర్వాత దశ వృద్ధికి ఇది దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకు అనుగుణంగానే తాజాగా తయారీ సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నెల 21, 22 తేదీల్లో భారత పర్యటనకు ఎలాన్ మస్క్ రావాల్సింది. కానీ, వివిధ కారణాల వల్ల దాన్ని ఏడాది చివరకు వాయిదా వేసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్‌లోకి టెస్లా ప్రవేశంపై సుదీర్ఘ కాలంగా ఊహాగానాలు వెలువడుతున్న విషయం తెలిసిందే. మస్క్ రాకతో వాటన్నింటికీ తెరపడతాయని అంతా భావించారు. కానీ, అది జరగలేదు. మరోవైపు అమెరికా సహా చైనా మార్కెట్‌లో కార్ల ధరలను కంపెనీ ఇటీవల గణనీయంగా తగ్గించింది. పోటీని తట్టుకోవడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.75	₹ 3.77

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹65,350 (22 క్యారెట్లు)	₹71,290 (24 క్యారెట్లు)
చెన్నై	
₹66,150 (22 క్యారెట్లు)	₹72,160 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹87,000

తప్పుదోవపట్టిస్తున్నారు.. జాగ్రత్త

మా పేరుతో తప్పుడు ప్రచారం • ప్రజలకు ఎల్ఐసీ అలర్ట్

దిల్లీ: ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ బుధవారం పబ్లిక్ నోటీసు జారీ చేసింది. ఎల్ఐసీతో పాటు, సంస్థకు చెందిన వ్యక్తుల పేరుతో వివిధ సామజిక మాధ్యమ ఖాతాల్లో మోసపూరిత ప్రకటనలు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొంది. ఇలాంటి ప్రకటనలపై ప్రజలు, పాలసీదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టింది."కొంతమంది వ్యక్తులు/ సంస్థలు మా సంస్థ పేరుతో వివిధ సోషల్‌మీడియా వేదికల్లో మోసపూరిత ప్రకటనలు ఇస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అనధికారికంగా ఎల్ఐసీకి చెందిన సీనియర్ అధికారులు, మాజీ ఉద్యోగుల చిత్రాలు, బ్రాండ్ నేమ్, లోగోను వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి మోసపూరిత కార్యకలాపాలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, పాలసీదారులకు సూచిస్తున్నాం" అని ఎల్ఐసీ తన పబ్లిక్ నోటీసులో పేర్కొంది. ఈతరహా ప్రకటనలను గుర్తిస్తే

వెంటనే ఎల్ఐసీ అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల ద్వారా యూఆర్ఎల్స్ పంపాలని సూచించింది. అలాంటివారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపింది. అధీకృత సమాచారం కోసం నేరుగా తమనే సంప్రదించాలని సూచించింది.

ఎయిర్‌టెల్ ఆఫర్..

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ కొత్త అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్స్‌ను తీసుకొచ్చింది. రోజుకు రూ.133 నుంచే ఈ కొత్త ప్యాక్స్ లభిస్తాయని, వీటితో 184 దేశాల్లో కవరేజీ పొందొచ్చని కంపెనీ తెలిపింది. అధిక డేటా ప్రయోజనాలు, ఇన్‌స్టాంట్ కనెక్టివిటీ, 24/7 కస్టమర్ సపోర్ట్‌తో వీటిని తీసుకొచ్చినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. 30 రోజుల వ్యాలిడిటీతో వస్తున్న రూ.3999 ప్యాక్‌ను లెక్కించి రోజుకు సగటు ధరను ఎయిర్‌టెల్ పేర్కొంది. వినియోగ దారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు గాను 184 దేశాలకు వేర్వేరు ప్యాకేజీలకు సబ్‌స్క్రైబ్ అవ్వాల్సిన అవసరం లేకుండా సింగిల్ ప్యాక్‌కు సబ్‌స్క్రైబ్ అవ్వొచ్చని ఎయిర్‌టెల్ తెలిపింది. స్థానిక సిమ్ కార్డుల కంటే తక్కువ ధరకే ఈ ప్లాన్లు లభిస్తాయని పేర్కొంది. తరచూ ప్రయాణాలు చేసే వారికి ఆటో రెన్యువల్ సదుపాయం కూడా ఉందని తెలిపింది. ఎయిర్‌టెల్ వెబ్‌సైట్‌ను పరిశీలిస్తే అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్స్ రూ.649 నుంచి ప్రారంభమవుతున్నాయి.

యూట్యూబ్‌కు పోటీగా..

'ఎక్స్' టీవీ యాప్!

ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ ట్విటర్‌ను సొంతం చేసుకున్న తర్వాత అనేక మార్పులు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో వీడియో స్ట్రీమింగ్ దిగ్గజం యూట్యూబ్‌కు దీటుగా ప్రత్యేక వేదికను తెచ్చేందుకు సిద్ధమయ్యారు. యూజర్లు హైక్వాలిటీ వీడియోలు అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ప్రత్యేకంగా టీవీ యాప్‌ను అందుబాటులోకి తేనున్నట్లు 'ఎక్స్' సీఈవో లిండా యాకరినో ప్రకటించారు. ఎక్స్ టీవీ యాప్ యూజర్ ఇంటర్‌ఫేస్ కూడా యూట్యూబ్ మాదిరిగానే ఉండనున్నట్లు తెలుస్తోంది.'చిన్న తెర నుంచి పెద్ద తెర వరకు.. ఎక్స్ అన్నింటినీ మార్చేస్తోంది. ఎక్స్ టీవీ యాప్‌తో నూతన, ఆకర్షణీయమైన కంటెంట్‌ను మీ స్మార్ట్ టీవీల్లోకి త్వరలో తీసుకురానున్నాం. పెద్ద స్క్రీన్‌లపై అత్యంత నాణ్యమైన కంటెంట్, అందులో లీనమయ్యే అనుభవాన్ని ఇస్తుంది. ప్రస్తుతం ఇది రూపుదిద్దుకుంటోంది' అని ఎక్స్ సీఈవో లిండా యాకరినో తన సోషల్‌మీడియా ఖాతాలో పేర్కొన్నారు. టీవీ యాప్ విశేషాలతోపాటు, ఇంటర్‌ఫేస్ ఎలా ఉండనుందనే విషయానికి సంబంధించి ఓ చిన్న వీడియోను ఆమె పోస్టు చేశారు.

బోయింగ్ మళ్లీ..

టేకాఫ్ సమయంలో ఊడిన విమానం టైరు

టేకాఫ్ సమయంలో విమానం టైరు ఊడిపోవడంతో ఓ బోయింగ్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయవలసి వచ్చింది. ఈ ఘటన దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లోని ఓఆర్ టాంబో అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం చోటుచేసుకుంది. దీంతో బోయింగ్‌పై మరోసారి విమర్శలు తలెత్తుతున్నాయి. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ నెటిజన్ షేర్ చేసిన వీడియోలో విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే రన్‌వేపై ల్యాండ్ అయిన విమానం టైరు నుంచి పొగ రావడం కనిపించింది. కుడి వైపు వింగ్ పాక్షికంగా దెబ్బతిన్నట్లు వీడియోలో రికార్డ్ అయ్యింది."ఫ్లైట్ టేకాఫ్ సమయంలో చక్రం దెబ్బతిన్నా అది సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు" అని దక్షిణాఫ్రికా విమానయాన సంస్థ తెలిపింది. ఎయిర్‌లైన్స్ ప్రతినిధి మాట్లాడుతూ సిబ్బంది ఈ విషయాన్ని గమనించి అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలు చేరుకొనేందుకు వారికోసం మరో విమానాన్ని ఏర్పాటుచేశామన్నారు. కాగా, గత కొంత కాలంగా బోయింగ్ విమానాల పని తీరుపైనా, వాటిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలపైనా కంపెనీ పలు కేసులను ఎదుర్కొంటుంది.

పోలింగ్ రోజున ర్యాపిడో

ఉచిత సర్వీసులు

కేవలం కర్ణాటకలో మాత్రమే

దేశంలో ఎన్నికల పండగ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రైడ్ షేరింగ్ 'ర్యాపిడో' ఓటర్ల కోసం ఓ ఆఫర్ తీసుకొచ్చింది. పోలింగ్ కేంద్రాల వద్దకు ఉచితంగా బైక్ రైడ్ సదుపాయాన్ని కల్పిస్తామని బుధవారం ప్రకటించింది. తమ సేవలను కేవలం కర్ణాటకలో మాత్రమే అందించేందుకు సిద్ధమైంది. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో భాగంగా తమవంతు కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ర్యాపిడో ఓ ప్రకటనలో పేర్కొంది. ఎన్నికల కోసం ఎల్లలు దాటి.. స్వదేశానికి వేల మంది ఎన్నారైలు! ఇందుకోసం 'సవారీ జిమ్మదారీకీ' కార్యక్రమం పేరిట సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు మాత్రమే సేవలందించేందుకు సిద్ధమైనట్లు తెలిపింది. బెంగళూరు, మైసూర్, మంగళూరులో ఓటు వినియోగించుకునేవారు కోడ్‌ను వినియోగించి తమ సేవలను పొందాలని కోరింది.

సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. 'ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం అని పతంజలి ప్రకటించారు. సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలు చేసింది. అంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్‌సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. 'మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలని ఆదేశించింది.

కాళేశ్వరంపై విచారణ షురూ..

మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఏపికి అప్పనంగా అప్పజెప్పారని కేసీఆర్ పై ఫైరయ్యారు. ఆయన మాట్లాడుతూ" కేసీఆర్.. కృష్ణా జలాలను సరిగా ఉపయోగించుకోలేదు కృష్ణా జలాల్లో 555 టీఎంసీలు రాష్ట్రానికి రావాలి. గత కేసీఆర్ ప్రభుత్వం 299 టీఎంసీలు మాత్రమే అడిగింది. గత పదేళ్లు కృష్ణా జలాలను కేసీఆర్ పట్టించుకోలేదు పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చూస్తున్నాం భద్రాద్రి పవర్ ప్లాంట్ కూడా సరిగా నిర్మించలేదు కేసీఆర్ వల్లే రాష్ట్రంలో ఇరిగేషన్ రంగం నాశనమైంది. సరైన ప్రణాళిక లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు డిజైన్ బెస్ట్ మేడిగడ్డ బ్యారేజీ కుంగింది కేసీఆర్ పాలనలోనే కేసీఆర్ చేతగాని తనంతోనే కాళేశ్వరం, మేడిగడ్డ ధ్వంసం అయ్యాయి. కేసీఆర్ ఫ్యామిలీ దోపిడీ భారం రాష్ట్రంపై పడింది. కేసీఆర్ హయాంలోని నాసిరకం పనులతోనే పంటలు ఎండాయి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావు ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. రైతులు పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొంటుంది

భారీగా అక్రమార్జన

ఎట్టకేలకు చిక్కిన స్క్రాప్ మాఫియా డాన్

దిల్లీ: స్క్రాప్ మెటీరియల్ మాఫియా ద్వారా అక్రమంగా రూ.కోట్లు సంపాదించిన రవి కానా, అతడి ప్రియురాలు కాజల్ ఝా ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. థాయ్‌లాండ్ పోలీసులు వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. నోయిడా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రవి కానా పశ్చిమ ఉత్తరప్రదేశ్ గ్యాంగ్‌స్టర్. స్క్రాప్ మెటీరియల్‌ను సేకరించి అమ్మేందుకు రానా 16 మందితో కూడిన గ్యాంగ్‌ను నడిపేవాడు. దిల్లీలోని పలువురు వ్యాపారవేత్తలను మోసగించి అనతికాలంలో రూ.120 కోట్లకు పైగా సంపాదించాడు. దోపిడీ, కిడ్నాపింగ్ వంటి పలు కేసుల్లో కీలక నిందితుడు. రానాతో సహా గ్యాంగ్‌లోని వారిని పట్టుకునేందుకు నోయిడా పోలీసులు ప్రణాళిక వేశారు. ఈ క్రమంలోనే థాయ్‌లాండ్ పోలీసులతో సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఎప్పటికప్పుడు రానాకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. జనవరిలో అతడిపై రెడ్ కార్నర్ నోటీస్‌ను జారీ చేశారు. ఇప్పటివరకు రానా గ్యాంగ్‌లోని ఆరుగురిని అరెస్టు చేశారు. తమ కార్యకలాపాల కోసం వినియోగించిన పలు స్క్రాప్ గోడౌన్లను సీజ్ చేశారు. అతడితో సహా అనుచరుల అక్రమాస్తులను జప్తు చేశారు. రవి తన ప్రియురాలు కాజల్‌కు బహుమతిగా ఇచ్చిన బంగ్లాలో సోదాలు చేపట్టారు.

ఎన్నికల ప్రచారంలో అపశృతి

సభలో మాట్లాడుతూ స్పృహ కోల్పోయిన నితిన్ గడ్కరీ

ముంబయి: భాజపా అభ్యర్థి నితిన్ గడ్కరీ బుధవారం అస్వస్థతకు గురయ్యారు. మహారాష్ట్రలోని యవత్మాల్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ స్పృహ కోల్పోయారు. యవత్మాల్– వాశిమ్ స్థానం నుంచి మహాయుతి కూటమి తరఫున సీఎం ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన శివసేన నాయకురాలు రాజశ్రీ పాటిల్ పోటీ చేస్తున్నారు. ఆమె తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గడ్కరీ సభలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా కిందపడిపోయారు. ఇతర నేతలు, కార్యకర్తలు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయన.. విపరీతమైన ఎండ, ఉక్కపోత కారణంగా అస్వస్థతకు గురైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. గత పదేళ్లుగా నాగ్‌పుర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్కరీ.. తాజా ఎన్నికల్లోనూ మరోసారి అక్కడినుంచే బరిలోకి దిగారు. ఏప్రిల్ 19న అక్కడ పోలింగ్ జరిగింది.

ఇరాన్‌తో జాగ్రత్తగా మసులుకోండి

పాక్‌కు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్: ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే యోచనలో ఉన్న దేశాలు పునరాలోచించుకోవాలని అగ్రరాజ్యం అమెరికా సూచించింది. లేనిపక్షంలో ఆంక్షలు తప్పవని మంగళవారం హెచ్చరించింది. పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. పాక్ పర్యటనలో ఉన్న ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ సోమవారం చర్చలు జరిపారు. వారి సమక్షంలో ఎనిమిది ఒప్పంద పత్రాలపై ఇరుదేశాల ఉన్న

తాధికారులు సంతకాలు చేశారు. ద్వైపాక్షిక వాణి జ్యాన్ని 1,000 కోట్ల డాలర్లకు చేర్చాలనేది వీటిలో ఒక టి. పాక్‌లో ఎన్నికలు జరిగిన తర్వాత ఒక దేశాధినేత అక్కడ పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి తాజా హెచ్చరికలు వెలువడ్డాయి. మరోవైపు పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణుల కార్యక్రమానికి సరఫరాదారులుగా ఉన్న సంస్థలపై అమెరికా గతవారం ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వీటిలో చైనాకు చెందిన మూడు కంపెనీలు ఉన్నాయి. ఆయా సంస్థలు సామూహిక విధ్వంసక ఆయుధాలను వ్యాప్తి చేస్తున్నాయని.. అందుకే వాటిపై చర్యలు తప్పడం లేదని అగ్రరాజ్య విదేశాంగ అధికార ప్రతినిధుల్లో ఒకరైన వేదాంత్ పటేల్ వివరించారు. ఇవన్నీ బెలారస్, చైనా కేంద్రంగా పని చేస్తున్నాయన్నారు. పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి ఇవి మద్దతునిస్తున్నట్లు స్పష్టంగా తేలిందని పేర్కొన్నారు. మరో కార్యక్రమంలో పెంటగాన్ మీడియా కార్యదర్శి ప్యాట్ రైడర్ మాట్లాడుతూ.. "పాక్‌తో అమెరికా సత్సంబంధాలు కొనసాగిస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 ఏప్రిల్ 2024
తెలంగాణ

ఆర్‌జీ-1లో డీఎంఎస్ (ఎలక్ట్రికల్) బిశ్వనాథ్ టెహ్రా పర్యటన..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) : బిశ్వనాథ్ టెహ్రా డీఎంఎస్ (ఎలక్ట్రికల్), జీడీకే-1సీహెచ్‌పీలో స్పాట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఆయన వెంట ఎస్.వి.రామమూర్తి ఏజీఎం (ఈఅండ్ఎం) ఆర్‌జీ-1 ఉన్నారు.కె.అశోక్‌కుమార్ ఏజీఎం (ఈఅండ్ఎం), సేఫ్టీ విభాగం రామగుండం రీజియన్, గీతేంద్రసింగ్ డీజీఎం(ఈఅండ్ఎం), డి.రమేష్‌బాబు, మేనేజర్, జీడీకే.1 అండ్ 3వ గనులు, డి.శ్రీనివాస్, డీజీకే-1సీహెచ్‌పీ, పి.శ్రీనివాసరావు, సేఫ్టీ ఆఫీసర్, 1 అండ్ 3 గనులు, బి.హరీష్‌కుమార్, డీవైఎస్ఈ (ఈఅండ్ఎం) ,రాజేశ్వరరావు, ఫోర్మేన్ (ఎలక్ట్రికల్), బి.రాజేందర్, ఫోర్మేన్ (మెకానికల్), బి.మల్లేశం, పిట్ సెక్రెటరి, పాల్గొన్నారు. తనిఖీ సమయంలో (ఎలక్ట్రికల్) మెరిట్ వాగన్ లోడింగ్ బంకర్, సబ్-స్టేషన్ 2వ ఇంక్లయిన్ అవుట్ డోర్ సబ్ స్టేషన్ తనిఖి నిర్వహించారు.రక్షణ సూచనలు, సలహాలు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..!

- మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో హస్తం గూటికి చేరిన ముఖ్య నేతలు

కమాన్ పూర్, (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు పిన్ని రెడ్డి కిషన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎండి. ఇంతియాజ్, ముఖ్య నాయకులు పిల్లి శేఖర్, సుతారి రాజేందర్, నీల రాజయ్య, దండే కిషన్, నక్క శంకర్ , బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, దామెర సంపత్, పిడుగు అంజి, ఇరుగురాల చందర్, పొన్నగంటి రాయనర్స్, దాసరి రామస్వామి, బంగారు గట్టయ్య, కాసరవి, అమీర్ ఖాన్, పిడుగు భీమ లింగం, అంబటి కనకయ్య, మల్యాల తిరుపతి , కందుల మధు తో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కన్వీనర్ ఎస్ ఎస్ అన్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో పాలనలో మార్పు కనిపిస్తున్నదని, ప్రజా పాలన దిశగా ముందుకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము కూడా భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని, పదవుల కోసమో, ఇంకా ఇతర వేరే వాటి కోసమో కాదని అన్నారు.

ఆర్‌జీ రీజియన్ ఉత్పత్తి..ఉత్పాదకత.. బొగ్గు రవాణాపై సమీక్షా..

- ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి): ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో ఆర్‌జీ-1,2,3 అండ్ ఏఎల్‌పీ ఏరియాలకు సంబంధించిన జీఎంలు, ఏజెంట్‌లు, ప్రాజెక్ట్ అధికారులతో ఉత్పత్తి, ఉత్పాదకత,బొగ్గు రవాణా, ఓవర్‌బర్డెన్ తరలింపుకు సంబంధించి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆర్‌జీ-1,2,3 అండ్ ఏఎల్‌పీ ఏరియాల వారిగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి చేపట్టవలసిన ప్రణాళికలు, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించటానికి చేపట్టవలసిన ప్రణాళికల గురించి ఏరియా జీఎంలకు దిశా నిర్ధేశము చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-1,2,3 అండ్ ఏఎల్‌పీ ఏరియాలకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికలు, ఓవర్‌బర్డెన్ తరలింపు గురించి చర్చించారు. గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి దిశానిర్దేశం చేశారు.నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల గురించి విధి విధానాలను అధికారులకు వివరించారు.బొగ్గు రవాణా సమయంలో తీసుకోవలసిన క్వాలిటీ, రక్షణ చర్యలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఆర్‌జీ-2 ఏరియా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్‌జీ-3 ఏరియా ఎన్.సుధాకర్‌రావు,పిఒ చంద్రశేఖర్, ఏజెంట్ బానోతు సైదులు, చిలక శ్రీనివాస్, ఏరియాల ఏజెంట్‌లు, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

కాగితాల హామీలు...కాంగ్రెస్ పార్టీ హామీలు..

- రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పార్టీ..
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పండి..
- ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని నిలదీయాలి..
- బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈశ్వర్..

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 24, (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా 8వ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రుణమాఫీ, క్వింటల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేయడంతో పాటు రైతులను కాంగ్రెస్ పార్టీ ఆరిగోస పెడుతుందని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేశామన్నారు. ఎంతో ముంది రైతులు ఆత్మహత్య చేసుకున్న కనీసం రైతుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం పరామర్శించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ పార్టీ పోరాటంతోనే హామీలు సాధ్యమవుతాయని అన్నారు. పెద్దపల్లి అభ్యర్థిగా ఒక అవకాశం కల్పించాలని ప్రజలను పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు.

ఆర్‌జీ-1 ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన.. ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి): సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా హాస్పిటల్‌ను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్‌లోని పోస్ట్ ఆపరేటివ్ వార్డ్‌ను తనిఖీచేసి అందులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 'కార్డియాక్ క్యాథ్ ల్యాబ్' ఏర్పాటుకు అవసరమైన వసతులు పరిశీలించారు.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌జీ -1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్‌ను ఆదేశించారు.ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్‌లో త్వరలో 'కార్డియాక్ క్యాథ్ ల్యాబ్'ను ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఈ 'కార్డియాక్ క్యాథ్ ల్యాబ్' ద్వారా గుండె ధమనులు, గుండె గదులను దృశ్యమానం చేయడానికి, ఏదైనా స్టెనోసిస్ లేదా అసాధారణతను గుర్తించడానికి ఉపయో గించే డయాగ్నస్టిక్ ఇమేజింగ్ పరికరాలతో కూడిన పరీక్ష గది ఏర్పాటు కోసం అన్ని ఏర్పా ట్లు చేయటం జరిగిందని అన్నారు. కార్డియాక్ కాథెటరైజేషన్ లాబొరేటరీలు సాధారణంగా హైదరాబాద్ సూపర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ లో మాత్రమే ఉన్నాయని, క్యాథ్ ల్యాబ్‌ను సింగరేణిలోనే మొదటిసారిగా రామగుండం ఏరియా-1లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.తద్వారా గుండెకు సంబంధించిన అత్యవసర అన్ని రకాల పరీక్షలు,వైద్యం ఇక్కడే చేయటం జరిగితుందని అన్నారు. ఉద్యోగులకు అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం కోసం ఖర్చుకు వెనుకడకుండా అత్యాధునిక అదునాతన టెక్నాలజీ యంత్రాలను ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు ధీటుగా కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు ఇక్కడే అందిచటానికి వీలుగా ఏరియా హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌గా మార్చటం జరగుతుందని, తద్వారా ఎమర్జెన్సి సమయంలో హైదరాబాద్‌కు వెళ్ళే అవసరం లేకుండా ఇక్కడే అన్ని రకాల గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఆర్‌జీ-2 ఏరియా జీఎం ఎల్.వి.సూర్య నారాయణ, డి.వై.సి.ఎం.ఓ.డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, హెల్త్ అధికారులు డాక్టర్ సుమన్, డాక్టర్ కారం పద్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంగానగర్ ఫిల్టర్‌బెడ్‌ను తనిఖీ చేసిన..

సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) : రామగుండం రీజియన్‌లోని సింగరేణి ఉద్యోగుల క్వార్టర్‌లకు సురక్షిత తాగునీరు అందించుటలో భాగంగా బుధవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆర్‌జీ-1,2,3 ఏరియాల జీఎంలతో కలిసి గంగానగర్ వద్ద ఉన్న 1½ మిలియన్ గ్యాలన్‌ల సామర్థ్యం గల ఫిల్టర్‌బెడ్‌ను తనికి చేయటం జరిగింది.ఫిల్టర్‌బెడ్‌లో చేపడుతున్న క్లోరినేషన్ పద్ధతి, రా-వాటర్, ఫిల్టర్ వాటర్ రోజు వారి కెపాసిటి గురించి చర్చించారు.త్వరలో కాలనీలకు సరఫరా చేసే నీటి విషయమై శాశ్వత పరిష్కారం కోసం రూ.18కోట్లతో వ్యయంతో '35 ఎల్ఎండీ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల' నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేసి కాలనీలకు సురక్షిత తాగునీరు అందించటం జరిగితుందని తెలిపారు.కాలనీలకు సరఫరా చేయునీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి ఎటువంటి అంతరాయం కలగకుండా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఆర్‌జీ-2 ఏరియా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్‌జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర్ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పేరుతో భూకబ్జాలకు ప్రయత్నాలు..

- అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తే ఊరుకునేది లేదు.. - దౌర్జన్యాలు చేసి కూల్చివేస్తే ప్రజా వ్యతిరేకత తప్పదు..
- చిరు వ్యాపారులకు, రోడ్డు వెడల్పు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది..
- రోడ్డు వెడల్పు బాధితులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని చిరు వ్యాపారులను, రోడ్డు వెడల్పు బాధితులను బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కలసి పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారికి అండగా ఉంటామని కొప్పుల ఈశ్వర్ భరోసా కల్పించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడు తూ రోడ్డు వెడల్పు పేరుతో భూకబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా జీవన ఉపాధి పొందుతూన్న చిరు వ్యాపారులను ఇబ్బందు లకు గురి చేసి దౌర్జన్యాలు చేసి కూల్చివేస్తే ప్రజావ్యతిరేకత తప్పదన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి అభివృద్ధి పేరుతో కూల్చివేయడమేంటని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు అభివృద్ధికి మేము ఆటంకం కాదని, అభివృద్ధి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు. రోడ్డు వెడల్పు అభివృద్ధికి ఎంత వరకు అవసరమో అంతే రెండు వైపులా తీసుకోవాలి కానీ ఒకే వైపు నుండి తీసుకోవడమేంటని ప్రశ్నించారు. ఇప్పట ికైనా స్థానిక ప్రజలకు చిరు వ్యాపారులకు భరోసా కల్పించి వారికి ముందుగా అన్ని రకాలుగా ఏర్పాటు చేసిన తర్వాతనే అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే సింగరేణి క్వాటర్లలో నివాసం ఉంటున్న వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజా ప్రతినిధి స్వయంగా తానే కూల్చివేత కార్య క్రమాలు చేపట్టడం దురదృష్టకరమన్నారు. ఇదే విషయంపై స్థానిక కార్మికులు వారి సమస్యలను కొప్పుల ఈశ్వర్‌కు విన్నవించడంతో వెంటనే ఆయన సింగరేణి సీ అండ్ ఎమ్‌డి బలరాంతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఎన్ఎండిని కొప్పుల ఈశ్వర్ కోరారు.

క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్‌గా అభిషేక్‌పాల్..

- మక్కాన్‌సింగ్ చేతులమీదుగా అందజేత..

గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) : రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతులమీదుగా రామగుండం కార్పొరేషన్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ పాస్టర్ కే.అభిషేక్‌పాల్‌కు, రామగుండం నగర అధ్యక్షులు బొంతల రాజేష్ నియామక పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ జెర్మియ కల్వల,క్రిస్టియన్ కో-ఆర్డినేటర్ టి.రాహుల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అభిషేక్‌పాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న క్రైస్తవుల సంక్షేమం కొరకు సమస్యల పరిష్కారానికి తప్పకుండా శాసన సభ్యులు ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని,తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను తప్పకుండా నిర్వహిస్తానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

మా కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం ఎవరికి చుట్టం కాదు

- వ్యవస్థలను వ్యవస్థలుగా నడిపిస్తాం..!
- ప్రజల ఆశలు వమ్ము చేయకుండా పని చేసి చూపిస్తా..!
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కమాన్ పూర్, (జనంసాక్షి) : గత ప్రభుత్వంలో చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన మర్డర్లు చేసి తిరుగుతున్నారంటూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం లో చట్టం ఎవరికి చుట్టము కాదని... వ్యవస్థలను వ్యవస్థలుగా నడిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటు భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మహిళా సోదరీమణులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయమైందని ఆరోపించారు. ఆ డబ్బులతో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ఆ ఘటన మరువకముందే ఓడేడ్ బ్రిడ్జి గాలికి కూలిపోయిందని ఓడేడు బ్రిడ్జి నిర్మాణం పైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్ లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమని హెచ్చరించారు. తనపై నమ్మకంతో మంథని ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రంలో కీలక మంత్రిగా ఉండేలా చేసిన మంథని నియోజక వర్గ ప్రజల ఆశలు వమ్ము చేయకుండా పనిచేసి తీరుతానని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కమాన్ పూర్ మండలాన్ని గత పాలకులు మూడు ముక్కలు చేశారని, వాణిజ్య వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, శ్రీపాద విగ్రహం నుంచి పెంచికల్పేట వరకు డబుల్ రోడ్డు తదితర పనులను త్వరలోనే చేపట్టి తీరుతామన్నారు. యువతకు, మహిళలకు ఉపాధి కోసం తగు చర్యలు చేపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతీ, సింగల్ విండో చైర్మన్ భాస్కరరావు, మండల కన్వీనర్ ఎస్ ఎస్ అన్వర్, గాండ్ల మోహన్, రంగు సత్యం, ఆడపు రమేష్, భద్రపు శంకర్, ముత్యాల దామోదర్, ఆకుల ఓదెలు, కటకం రవి, అంబీర్ శ్రీనివాస్, బొంపల్లి రాజయ్య, ఇక్బాల్, రఫిక్, మల్యాల తిరుపతి, కుక్క రవి, పిడుగు శంకర్, ఎండి ముస్తాక్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత ఆధార్ కోసం పరుగులు తీసిన డేవిడ్ వార్నర్

ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి ఇక్కడ అభిమానులకు బాగా దగ్గరయ్యాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న వార్నర్‌కు క్రికెట్ మాత్రమే కాదు.. ఇతర యాక్టివిటీలు కూడా ఎక్కువే. ముఖ్యంగా సినిమాలకు సంబంధించిన రీల్స్‌తో అభిమానులు ఆకట్టుకోవడంలో ఎప్పుడూ ముందుంటాడు ఈ స్టార్ క్రికెటర్. తను పోస్ట్ చేసే ఫొటోలు, వీడియోలకు మిలియన్ల కొద్దీ వ్యూస్, లైకులు వస్తుంటాయి. ఈ ఆస్ట్రేలి యా డ్యాషింగ్ ఓపెనర్ తాజాగా మరో రీల్‌తో అభిమానుల ముందుకొచ్చాడు. తాజా వీడియోలో వార్నర్ ఉచిత ఆధార్ కార్డు కోసం పరుగు లు తీస్తూ కనిపించాడు. ఢిల్లీలోని అరుణ్‌జెట్లీ మైదానంలో హోస్ట్‌తో వార్నర్ కాసేపు సరదా గా ముచ్చటించాడు. ఆ సమయంలో సినిమాకు వెళ్దామని హోస్ట్.. వార్నర్‌ను అడగ్గా రాలేనని సమాధానమిస్తాడు. ఇక ఫ్రీ భోజనం అని చెప్ప నా వద్దంటాడు. చివరకు అక్కడ ఆధార్ కార్డు ఉచితంగా ఇస్తున్నారు అని చెప్పగానే.. వార్నర్ వెంటనే హోస్ట్‌ను ఎత్తుకుని 'చలో చలో..' అంటూ అక్కడి నుంచి పరుగులు తీస్తాడు. ఈ ఫన్నీ వీడియోని ఢిల్లీ క్యాపిటల్స్ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేయగా.. ప్రస్తుతం ఆ వీడియో నవ్వులు పూయిస్తోంది.

మరో ఉత్కంఠ పోరుకు రంగం సిద్ధం

ఆర్సీబీతో నేడు తలపడనున్న సన్‌రైజర్స్

ఐపీఎల్ 2024 41వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. గురువారం జరిగే ఈ మ్యాచ్ ఆర్సీబీకి ఎంతో కీలకం కానుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ మ్యాచ్‌లో విజయం సాధించ డం ద్వారా ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవచ్చు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో మరోసారి రికార్డుల పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ 41వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. విశేషమేమిటంటే.. మ్యాచ్ ప్రథమార్థంలో ఆర్సీబీపై 287 పరుగులు చేసి సన్‌రైజర్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఆర్సీబీ బ్యాట్స్‌మెన్స్ 262 పరుగులు మాత్రమే చేసింది. ఇప్పుడు రెండు జట్లు మళ్లీ తలపడేందుకు సిద్ధమయ్యాయి. గత మ్యాచ్‌లో ఇరు జట్లు మొత్తం 549 పరుగులు చేయడంతో ఈ మ్యాచ్‌లోనూ పరుగుల వర్షం కురిసే అవకాశం ఉంది. ఆర్సీబీతో జరిగిన గత మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 22 సిక్సర్లు కొట్టడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో మొత్తం 81 బౌండరీలు నమోదయ్యాయి.ప్రస్తుతం బ్యాటర్ల స్వర్గధామంగా మారిన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ఎస్ఆర్‌హెచ్ జట్టుతో ఆర్సీబీ జట్టు తలపడనుంది. అందువల్ల ఈ మ్యాచ్‌లోనూ సిక్స్-ఫోర్ల వర్షం కురిసే అవకాశం ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ఇప్పటి వరకు 24 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఈ క్రమంలో ఎస్ఆర్‌హెచ్ జట్టు 13 సార్లు విజయం సాధించింది. ఇప్పుడు ఆర్సీబీ 10 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. కొన్ని కారణాల వల్ల మరో మ్యాచ్ రద్దయింది. ఇక్కడ ఎస్ఆర్‌హెచ్ జట్టు పటిష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఆర్సీబీ గత మ్యాచ్‌లో గొప్ప పోటీని ఇచ్చింది. అందువల్ల ఈ మ్యాచ్‌లోనూ ఇరు జట్ల నుంచి ఉత్కంఠ పోరును ఆశించవచ్చు.

కనీసం ప్లే ఆఫ్‌కు అయినా చేర్చాలి

పీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. గతంలో మాదిరిగానే ఈ సీజన్‌లోనూ ఆలస్యంగా గెలుపు బాట పట్టిన ముంబై.. హ్యాట్రిక్ ఓటములతో వెనకపడిపోయింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఎనిమిది మ్యాచ్‌లలో 3 గెలిచి, 5 ఓడిపోయింది. ప్రస్తుతం ముంబై 6 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ముంబై ఆడాల్సిన తదుపరి ఆరు మ్యాచ్‌ల్లో కనీసం 5 గెలిస్తేనే.. ప్లే ఆఫ్‌కు అవకాశాలు ఉంటాయి. లేదంటే అంతే సంగతులు. ముంబై ఇండియన్స్ చివరిసారిగా 2020లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత సీజన్ నుంచి ముంబై పేలవ ప్రదర్శన కొనసాగిస్తోంది. రోహిత్ శర్మ సారథ్యంలో గత మూడు సీజన్లలో ఒక్కసారి మాత్రమే ప్లే ఆఫ్‌కు చేరింది. దీంతో ముంబై కెప్టెన్‌గా ఉన్న రోహిత్ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా అంబానీ ఫ్యామిలీ నియమించింది. గుజరాట్ టైటాన్స్‌కు టైటిల్ అందించిన హార్దిక్ కోసం భారీ మొత్తాన్ని వెచ్చించి.. సారథిని చేసింది. కానీ హార్దిక్ మాత్రం తన మ్యాజిక్ చూపించలేకపోతున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో కాకుండా.. కెప్టెన్‌గానూ తేలిపోయాడు. ఓ సారథిగా కీలక సమయాల్లో నిర్ణయాలు తీసుకోవడంలోనూ తడబడుతున్నాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యాపై ఇంటా, బయటా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ సమయంలో హార్దిక్‌కు అండగా ఉండాల్సిన ముంబై ఇండియన్స్ యజమాన్యం గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2024లో ముంబైని కనీసం ప్లే ఆఫ్‌కు అయినా చేర్చాలని అంబానీ ఫ్యామిలీ హార్దిక్‌ను హెచ్చరించిందని సమాచారం. లేదంటే కెప్టెన్సీ నుంచి తప్పిస్తామని వార్నింగ్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఇందులో ఎంత నిజముందో తెలియాల్సి ఉంది. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న విషయం తెలిసిందే.

664 అంతర్జాతీయ మ్యాచ్‌లు.. 34,357 పరుగులు..

భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పుట్టిన రోజు నేడు. కోట్ల మంది క్రికెట్ అభిమానుల గుండెల్లో కొలువుదీరిన ఈ క్రికెట్ గాడ్.. నేటితో 51వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచిన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, పలువురు ప్రముఖులు సచిన్‌కు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు.

ఈ సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సచిన్‌కు ఎక్స్ వేదిగా ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. సచిన్ తన 24 ఏళ్ల క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ విషెస్ తెలిపింది. 664 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచుల్లో 34,357 పరుగులు చేసినట్లు గుర్తు చేసింది. 201 వికెట్లు తీసినట్లు తెలిపింది. అదేవిధంగా 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన విషయాన్ని ప్రస్తావించింది. అంతర్జాతీయ మ్యాచుల్లో 100 శతకాలు బాదిన ఏకైక క్రికెటర్ అని కొనియాడింది. క్రికెట్ లెజెండ్‌కు ఇవే మా పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

మైదానంలో ఉన్నాడంటే.. స్టేడియంలో ప్రేక్షకులు థ్రిల్ కావాల్సిందే. చెన్నైలోని చిదంబరం స్టేడియం అయితే హోరెత్తిపోతుంది. మంగళవారం లక్నో సూపర్ గెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. మిస్టర్ కూల్ ధోనీ ఒకే ఒక్క బంతి ఆడాడు.

స్టోయినిస్ కొత్త చరిత్రను లిఖించాడు

లక్నో సూపర్‌జెయింట్స్ పేసర్ మార్కస్ స్టోయినిస్ కొత్త చరిత్రను లిఖించాడు. 13 ఏళ్ల రికార్డును కూడా బద్దలు కొట్టడం విశేషం. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన స్టోయినిస్ 63 బంతుల్లో 124 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ అజేయ సెంచరీతో స్టోయినిస్‌కు ప్రత్యేక రికార్డ్ ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 39వ మ్యాచ్‌లో మార్కస్ స్టోయినిస్ తుఫాన్ సెంచరీ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ తరపున రుతురాజ్ గైక్వాడ్ (108) సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ సెంచరీ సాయంతో సీఎస్‌కే జట్టు 20 ఓవర్లలో 210 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన లక్నో సూపర్ జెయింట్స్ తరపున మార్కస్ స్టోయినిస్ మెరుపు బ్యాటింగ్ చేశాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన స్టోయినిస్ (124) అజేయ శతకం సాధించి లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు విజయాన్ని అందించాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మార్కస్ స్టోయినిస్ 124 పరుగులతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంటే ఐపీఎల్‌లో ఛేజింగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా స్టోయినిస్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు పాల్ వాల్తాటి పేరిట ఉండేది. 2011లో పై పంజాబ్ కింగ్స్ తరపున ఆడిన పాల్ వాల్తాటి 63 బంతుల్లో 120 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇప్పుడు ఈ రికార్డును స్టోయినిస్ చెరిపేశాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై 63 బంతులు ఎదుర్కొన్న మార్కస్ స్టోయినిస్ 6 భారీ సిక్సర్లు, 13 ఫోర్లతో అజేయంగా 124 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల యంత్రంగా నిలిచాడు. దీంతో గత 13 ఏళ్ల రికార్డును చెరిపేయడంలో స్టోయినిస్ సఫలమయ్యాడు.

కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ బస్సుయాత్ర మొదలుపెడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ ఇంటికెళ్లి శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి,, గడ్డియన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్, పవన్, వీరన్న యాదవ్, ప్రదీప్, నవీద్,విక్కీ, సన్నీ పాల్గొన్నారు.

జిల్లాకు ఎన్నికల అధికారులు, పరిశీలకుల నియామాకం

మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిది/కాప్రా, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులుగా ఎన్నికల కమిషన్ నియమించిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ఐఆర్ఎస్, ధృవ్ భోళా, ఐఏ అండ్ ఏఎస్, జనరల్ అబ్జర్వర్ గా డాక్టర్ ఎం ఎస్.ప్రియాంక శుక్లా ఐఏఎస్, పోలీస్ ఆబ్జర్వర్ గా డాక్టర్ శ్రీ.రామేశ్వర్ సింగ్, ఐపిఎస్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి జిల్లా లో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల అభ్యర్థులు, ఎన్నికల పరిశీలకులకు సలహాలు, సూచనలు, ఫిర్యాదులు చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని వ్యయ పరిశీలకులుగా మనోజ్ అలో ఈస్ లక్రా ఐఆర్ఎస్, 7337047775, ధ్రువ భోళా ఐ ఎ అండ్ ఏ ఎస్ 7337047778, జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎంఎస్ ప్రియాంక శుక్లా ఐఎఎస్, 7337047776, పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, ఐపిఎస్, 7337209990 ఫోన్ నెంబర్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటె, ఈ నంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. వీరికి కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులు ఎఫ్ -26లో జనరల్, వ్యయ, పోలీస్ అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ డాక్టర్ఎంఎస్ ప్రియాంక శుక్లా ఐఎఎస్ ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, పరిశీలకులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి పార్లమెంట్ నియోజక వర్గానికి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులు పరిశీలిస్తారని, ఎన్నికలు ముగిసేంత వరకు వీరు జిల్లాలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

డీఎస్పీ చేతిలో తుపాకీ మిస్ ఫైర్

- ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఆర్పీఎఫ్ అధికారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం (జనంసాక్షి) : ప్రమాదవశాత్తు గన్ పేలి సీఆర్పీఎఫ్ డీఎస్పీ శేషగిరిరావు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసగుప్ప 81 బెటాలియన్‌లో చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే ఆయ నను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ క్యాంపులో అసిస్టెంట్ కమాండెంట్‌గా డీఎస్పీ శేషగిరిరావు విధులు నిర్వహిస్తున్నారు. పూసగుప్ప సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో ఆయన ఉంటున్నారు. అయితే ఈరోజు విధి నిర్వహణలో ఉండగా, తన వద్ద ఉన్న గన్ మిస్‌ఫైర్ అయి ఛాతిలోకి బుల్లెట్ వెళ్లింది. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది ఆయనను చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన అనంతరం వైద్యులు పరీక్షించి, ఆయన అప్పటికే మృతి చెందారని తెలిపారు. అయితే గన్ మిస్ ఫైర్ జరిగిందా లేదా డీఎస్పీ శేషగిరిరావు ఆత్మహత్యకు ఏమైనా పాల్పడ్డారా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు పూర్తిగా గోప్యంగా ఉంచడంతో ఈ ఘటనపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శేషగిరిరావు స్వస్థలం ఏపీలోని అనంతపురం జిల్లాగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు సమాచారం.

కరీంనగర్‌లో మరో కార్పొరేటర్‌పై కేసు

- అధికారులు సహా మొత్తం 12మందిపై కేసు.. 4గురు రిమాండ్
- రేకుర్తిలో నకిలీ ధ్రువపత్రాలతో ఇంటిస్థలం కాజేందుకు యత్నం
- విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమేగాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకుగాను కరీంనగర్ 18వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవితో పాటు అతని భర్త కృష్ణ గౌడ్, కొత్త జైపాల్ రెడ్డి, మున్సిపల్ ఆర్ఐ/సీనియర్ అసిస్టెంట్ జంకే శ్రీకాంత్, మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు సహా మొత్తం 12 మందిపై కొత్తపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోద్కెంది. అందులో నలుగురిని రిమాండ్‌కు తరలించారు.

కరీంనగర్ బ్యాంకు కాలనీకి చెందిన దొమ్మటి యుగంధర్ 2020 మార్చిలో రేకుర్తి సర్వే నెంబర్ 16లో 711 చదరపు గజాల ఇంటి స్థలాన్ని తన భార్య దొమ్మటి లలిత పేరిట ప్రతిభ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసారు. ఒక షెడ్డును నిర్మించుకుని మున్సిపల్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని మ్యుటేషన్ ప్రక్రియలో ఉండగా , 2021 మార్చి 17న 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుదగోని కృష్ణ గౌడ్, అతని అనుచరులు గుడి రమణా రెడ్డి, మహ్మద్ ఫెరోజుర్ రెహమాన్, కాంపెల్లి రామాంజనేయులు మరి కొందరు యుగంధర్‌ను పిలిచారు. దీన్ని ఎందుకు కొనుగోలు చేసావని ప్రశ్నించారు. అదేరోజు సాయంత్రంలోగా 2లక్షల రూపాయలు ఇవ్వకుంటేరీ షెడ్డును జేసీబీతో కూల్చివేస్తామని బెదిరించారు. బెదిరింపులకు స్పందించక పోవడంతో తెల్లవారేసరికి షెడ్డును ధ్వంసం చేశారు. బాధితుడు తన స్నేహితుడు పుల్లూరి శ్రీపతి రావుతో కలిసి సుదగోని కృష్ణ గౌడ్ వద్దకెళ్లి అడగగా.. డబ్బు చెల్లించని యెడల కూల్చివేస్తానన్నాడు. గత్యంతరం లేక లక్ష యాభై వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకొని రెండు రోజుల్లో చెల్లించానని, అయితే ఇంటి నెంబర్ సమయంలో ఆ స్థలం ప్రతిభది కాదని, రేవోజు లక్ష్మీరాజం వ్యక్తిదని, అతని నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపాడన్నాడు. ఆ తర్వాత మళ్లీ కృష్ణాగౌడ్, ఫిరోజ్ ఖాన్లు వచ్చి కట్టవద్దని బెదిరించారు. ఈ మొత్తం ప్రక్రియ ముగిసేదాకా జరిగిన అక్రమ తతంగాలపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏ6. మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ (రేకుర్తి), ఏ7. కాంపెల్లి రామాంజనేయులు (గట్టుబుత్కూరు), ఏ9 జంకే శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ / ఆర్ఐ) విద్యానగర్, ఏ10 కొత్తపల్లి రాజు (సీతారాంపూర్), ఏ1 రేవోజు లక్ష్మీరాజం, ఏ2 సుధ గోని కృష్ణ గౌడ్, ఏ3 కొత్త జైపాల్ రెడ్డి, ఏ4 సుదుగోని మాధవి, ఏ5 గుడి రమణారెడ్డి, ఏ8 గుర్రం రాజిరెడ్డి, ఏ11 రేవోజు పరిపూర్ణాచారి, ఏ12 రేవోజు రాఘవచారిలపై సీఆర్ నెం. 150/2024. యు/సెక్షన్ 120-బి, 467, 468, 471, 420, 386, 506, 447, 427 ఆర్‌డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపారు. నలుగురు నిందితులైన ఏ6, ఏ7, ఏ9, ఏ10లను కోర్టులో హాజరు పరచడంతో వారికి 14 రోజుల రిమాండ్ విధించారు.

ఫిర్యాదులు స్వీకరించబడవు : సీపీ

లోకసభ ఎన్నికల కోడ్ ప్రకటించబడి, మే నెల 13వ తేదీన ఎన్నికలు ఉన్నందున, ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిబంధనలు 22 ఏప్రిల్ 2024 రోజు నుండే అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం మే 14 నుండి కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఫిర్యాదుల స్వీకరణ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయాన్నీ ప్రజలు గమనించగలరు.

టీ హబ్ ఎకోసిస్టమ్ స్టార్టప్ ధ్రువ స్పేస్‌కు రూ.123 కోట్ల నిధులు ఇండియన్ ఏంజెల్ నెట్‌వర్క్ అల్పా ఫండ్ నుంచి లభించింది. హైదరాబాద్‌లో స్పేస్ టెక్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్టార్టప్ కంపెనీ ఈ నిధులను రాబోయే అంతరిక్ష నౌకల తయారీ సౌకర్యం, అవసరమైన ఉత్పత్తులను రూపొందించనున్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- నిబంధనల ప్రకారం నామినేషన్ల స్క్రుటిని ప్రక్రియ
- ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలను సన్నద్ధం చేయాలి
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 24(జనంసాక్షి) : సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి శ్రీజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.... పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్ఓ కార్యాలయం బయట, లోపల గడియారం ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కె సత్య పాల్ రెడ్డి, డిఈఓ పాణిని, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్లు విజయ భాస్కర్, జగదీశ్వర్,

మోదీ, రేవంత్ ఘరానా మోసగాళ్లు

- వాగ్దానాలు అమలు చేయటంలో విఫలం
- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /కాప్రా, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : మోదీ, రేవంత్‌లు ఇద్దరు పెద్ద మోసగాళ్లని ఎన్నికల వాగ్దానాలను అమలు చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మండిపడ్డారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం షామీర్‌పేట్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. రాగిడి లక్ష్మారెడ్డి వెంట ఆయన సతీమణి రాగిడి రజని లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు. తొలుత రాగిడి లక్ష్మారెడ్డి తన నివాసం నుండి భారీ ర్యాలీగా మేడ్చల్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనకు మద్దతుగా కేటీఆర్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. భారత దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజ్‌గిరి నుండి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత, పత్తా లేకుండా పోతుందని జోస్యం చెప్పారు. బాస్ ఇస్ బ్యాక్, బాస్ విల్ బి బ్యాక్ అంటూ.. తనదైన శైలిలో చామకూర మల్లారెడ్డి ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా తాను ప్రజాక్షేత్రంలో ఉన్నానన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పేదల కోసం ఎన్నో సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేశానన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గంలో స్థానికుడినని, ఈ పార్లమెంటు నుండి ఢిల్లీలో ప్రతినిత్యం వహించాలని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోసపు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని అన్నారు. హుజురాబాద్‌లో గజ్వేల్‌లో ఓడిన ఈటెల మల్కాజ్‌గిరిలోనూ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని, మత తత్వ బిజెపి కావాలా ! అవినీతి పార్టీ కాంగ్రెస్ కావాలా.. హైదరాబాదును విశ్వ నగరంగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కావాలా మల్కాజిగిరి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి అభ్యర్థించారు. రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ లు సురభి వాణి దేవి, బొగ్గారపు దయానంద్, తదితర ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ అభిమానులు, సానుభూతి పరులు, మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సీపీ సార్..
అందుకోండి పేదల సెల్యూట్..!!

- రేకుర్తిలోని ముస్లిం ఇండ్ల బాధితుల కృతజ్ఞతలు
- నిజాయితీ గల అధికారులతోనే ప్రజలకు న్యాయం
- కరీంనగర్ పోలీసు కమిషనర్ చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : దోపిడీ, పీడన, అణిచివేతకు గురవుతున్న బాధితులు న్యాయం కోసం విసిగిపోయి నిరసనలకు దిగడం, దిష్టిబొమ్మలు దహనం చేయడం సహజం. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు, పాలకుల నుంచి కనీస స్పందన లేక దిక్కుతోచని స్థితిలో పేదలు సర్కారు కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొట్టడం పరిపాటే..! కానీ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి రాజకీయ ప్రభావాలకు లొంగకుండా బాధితుల పక్షాన నిలబడ్డ అధికారులను ప్రజలు గుండెల్లో పెట్టుకోవడం చారిత్రాత్మకం. ఇదే సన్నివేశం బుధవారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తిలో ఆవిష్కృతమైంది. తమ ఇండ్లను బుల్డోజర్లతో కూల్చిన గ్యాంగ్ భరతం పట్టి, నిందితులను కటాకటాల్లోకి నెట్టిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతికి ముస్లిం బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నిజాయితీతో పనిచేసే అధికారులను ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని నిరూపించారు. ఇండ్లు కోల్పోయి న్యాయం కోసం ఎదురుచూస్తున్న తమకు ఊరట కలిగించిన పోలీసు అధికారికి 'థ్యాంకూ.. సీపీ సార్' అంటూ ఫ్లెక్సీ ప్రదర్శించి, ఆయన చిత్రానికి పాలాభిషేకం చేశారు. పేదలకు న్యాయం చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) సార్‌కు మా సెల్యూట్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా రేకుర్తిలోని జరీనానగర్, మొహసేన్‌నగర్ ఇండ్ల బాధితులు మాట్లాడుతూ.. పేదల పక్షాన కరీంనగర్ సీపీ అండగా నిలబడుతున్నారని, ఇలాంటి అధికారులతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, పోలీసుల పట్ల నమ్మకమూ పెరుగుతుందని చెప్పారు. కూలిన తమ ఇండ్లకు నష్ట పరిహారం అందించేలా చూడాలని, ఈ కేసుకు కారణమైన మిగతా నాయకులను కూడా అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు
ఓదెలు కుమార్ ఎంపిక

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సెక్రెట్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి కి చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి. ఓదెలు కుమార్ ఎంపిక కావడం జరిగినదని డీఈవో జనార్ధన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతను లో కాస్ట్ ను కాస్ట్ తో ప్రయోగాల ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆకర్షిచడానికి కృషి చేస్తూ విద్యార్థులచే ప్రయోగాలు చేస్తూ పాఠ్యాంశాలను బోధించడం జరుగుతుందని తెలిపారు. సైన్స్ , గణిత శాస్త్ర విభాగాల నుండి అంశం సైన్స్ ఎడ్యుకేషన్ రైసింగ్ భారత్‌లోని ఉప అంశం స్కూల్ యాస్ ఏ హబ్ ఫర్ ఇన్నోవేషన్ నుండి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ జయప్రద తెలిపారు. ఓదెలు కుమార్ ఎంపిక పట్ల జిల్లా సైన్స్ అధికారి సిహెచ్ జయపాల్ రెడ్డి, డిసిఇబి సెక్రెటరీ స్వదేశ్ కుమార్, అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, టిపిటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇందుర్తి గ్రామ ప్రముఖులు ఓదెలు కుమార్‌ను అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : బుధవారం రోజు ప్రకటించిన ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు కరీంనగర్, పెద్దపల్లి విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఏం.పి.సి విభాగంలో 470 మార్కులకు గాను ఎ. యశ్వంత్, సీహెచ్. మణిదీప్, బి. వైశాలి, ఆస్ఫియా నూరిన్, జి. అజయ్, ఎ. సాత్విక్, టి. రవళి ఏడుగురు 468 రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించారు. షిఫా షకీల్, బి. సాహితి, బి. శ్రావ్య, ఎస్. వైష్ణవి, బి. వైష్ణవి, ఎస్. సంజన, కె. ప్రణతి, పి. శ్రావ్య, బి. హితేష్, డి. మహేష్, బి. దేవిడ్ రాజు, ఆర్, నవదీప్, ఎస్. మేఘన, ఓ. శ్రీచందన, ఏరం నాజ్, 15 మంది 467 మార్కులు అలాగే 23 మంది 466 మార్కులు సాధించారు.

ప్రథమ సంవత్సరం బిపిసి విభాగంలో 440 మార్కులకు 8. సింధు 438 మార్కులు, జె. అంజనీ, సుమయ్య ఫాతిమా, అనీకా ఇఫ్ఫాత్, టి. ప్రసన్న, ఆర్. సృజన కుమార్, 5 మంది 437 మార్కులు అలాగే 9 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో 500 మార్కులకు గాను జి. రమ్య 487 మార్కులు, మేఘనాథ్ 485 మార్కులు సాధించారు. ఎంఈసీ ఏంఇసి విభాగంలో 500 మార్కులకుగాను రిషిక శర్మ 488 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులుగాను బి. ప్రశాంత్ 992 మార్కులు ఎస్. అభినయ 991 మార్కులు ఎన్. లహరి, పి. శ్రీవిద్య, వి. శ్రీతేజ, టి. ప్రవళిక, జి. మహాలక్ష్మి, 5 గురు 990 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో, నిదా హర్మిన్, కె. రాణి, మెం జబీన్ 990 మార్కులు సాధించారు. అలాగే 989 మార్కులు 6 గురు, 988 మార్కులు 4 గురు సాధించారు. సిఇసి విభాగంలో 1000 మార్కులకు గాను డి. సంజన 976 మార్కులు సాధించారు. ఇట్టి కార్యక్రమములో కళాశాలల ఫౌండర్, చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని పటిష్టమైన ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి ఫలితాలు సాధించడం సాధ్యమైందని రానున్న కాలములో మరింత ఉన్నతమైన విదార్థులను తయారు చేయడంలో ట్రినిటీ విద్యా సంస్థలు ముందుటా యని తెలియజేసినారు. కళాశాలల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యాదాహం అంతులేనిదని దానికై అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేసినారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి నందాల సాయి కిరణ్ యుపిఎస్ సి ఎగ్జాం లో ఆల్ ఇండియా 27 ర్యాంక్ (ఐఎఎస్) సాధించారని తెలిపారు. పరిమిత విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించడం ట్రినిటీ వ్యవస్థలకే గర్వకారణం అని తెలిపారు. వారు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను, అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల , ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : బుధవారం రోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను టి.శృతి 468, సిహెచ్. శ్రీహీత 468, వి.ప్రణవి 468, ఏ. శశిప్రీతమ్ 468, కె. వర్షిత్ 468, కె. రుత్విక్ 468, ఎస్. కార్తికేయ 468, కె.సృజల్ 468, టి.వర్షిత 468, ఎం.శ్రీవర్ష 468, పిజి.ప్రియామృత 468, కె.వర్షిణి 468, ఇ.ప్రసన్న 468, ఎం.రుత్విక 468, జి.లక్ష్మీప్రసన్న 468, కె.అభిలాష్ 468, మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించడం విశేషం. జూనియర్ ఇంటర్మీడియట్ బైపిసీ విభాగంలో 440 మార్కులకుగానూ బి.నీలిమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 8 మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసీ విభాగంలో 500 మార్కులకుగానూ టి.అఖిల్ 494 మార్కులతో రాష్ట్ర అగ్ర స్థానంలో నిలిచాడు. ఎం.సహస్రరెడ్డి 493 మార్కులు, వి.అక్షయ్వర్ధన్ 493 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ సిఈసి విభాగంలో 500 మార్కులకుగానూ ఎస్.సృష్టిత 492 మార్కులు సాధించగ బి.గ్రీష్మ 491 మార్కులు సాధించింది.

సీనియర్ ఇంటర్మీడియట్ ఏంపీసి విభాగంలో 1000 మార్కులకు గాను కె. కార్తికాబాబు 993 మార్కులు, టి.సాహిత్య 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. ఎల్.హర్షిత 992, బి.నిహారిక 992, ఎం.పల్లవి 991, డి.శివాంజలి 991, పి.విశ్వాణి 991, కె. మిశ్రా 991, ఎల్. అస్మిత 991, మారియామావిన్ 991, జి.ఉమాకాంత్ 991 మార్కులు సాధించారు. ఇంతేకాక 20 మంది విద్యార్థులు 990, అపై మార్కులు సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్మీడియట్ బై.పి.సి విభాగంలో 1000 మార్కులకుగాను సి. హెచ్. నిఖిల్ 990 మార్కులు, బి.అమిత 990 మార్కులు, ఏ.శ్రీనిది 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఏం.ఇ.సి విభాగంలో 1000 మార్కులకుగానూ ఎం.వినమ్రత 974 మార్కులు, జి.మహేష్ కుమార్ 974 మార్కులు సాధిం చారు. సి.ఈ.సి విభాగంలో నిమ్రా అజ్మీ 978 మార్కులు యమ్. నజీర్ 972 మార్కులు సాధించారు. పోటీ పరీక్షలతో పాటుగా ఐపీఈలో కూడా అద్భుత మార్కులతో ఘనవిజయం సాధించడం ఆనందంగా ఉందని డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మోదీ వ్యాఖ్యలు

- అవి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం
- కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ మండిపడ్డారు. మోదీ ప్రధానమంత్రిగా మత వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మోదీ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిపై అనర్హత వేటు వేయాలన్నారు. ఇందిరాగాంధీ హయాంలో కూడా 'ఇందిర అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిరా' అనుకున్నారని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బోయినపల్లి వినోద్ కుమార్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం రోజూ రెండు పూటలా ఆయన ప్రచారం కొనసాగుతోంది. బుధవారం ఉదయాన్నే వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కరీంనగర్ ప్రజలు గతంలో బండి సంజయ్‌కి బావోద్వేగంతో ఓట్లు వేశారని, ఐదేళ్లు ఎంపీగా ఉండి ఆయన ఐదు రూపాయలు కూడా తేలేదని వినోద్‌కుమార్ విమర్శించారు. అందుకే నియోజకవర్గ ప్రజలు ఈసారి సంజయ్‌కు ఓటు వేయొద్దని నిర్ణయించుకున్నారని చెప్పారు. గర్భిణులకు పాలు, గుడ్లు ఇస్తున్నామని బీజేపీ వాళ్లు పోస్టర్‌లు వేసుకున్నారని, ఆ పథకం జవహర్‌లాల్ నెహ్రూ అంగన్‌వాడీల ద్వారా అమలు చేసినప్పటి నుంచే ఉందని అన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పనులకు నిధులు ఇస్తున్నామని చెబుతున్నారని, దాని గురించి మన చట్టంలోనే ఉందని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిచి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి తెలంగాణ సమస్యలపై 553 సార్లు ప్రశ్నలు అడిగానని, కొత్తపల్లి– మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల వరకు తీసుకువచ్చానని, జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చా నని చెప్పారు. బండి సంజయ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు కనీసం ఒక నవోదయ పాఠశాల కూడా తేలేదని వినోద్ విమర్శించారు. తన హయాంలో కరీంనగర్‌కు రూ.1000 కోట్ల నిధులు తెచ్చినట్లు తెలిపారు. తనను పార్లమెంటుకు పంపితే తెలంగాణ ప్రజల గొంతుకై వినిపిస్తానని ఆయన చెప్పారు. గోదావరి జలాలను అచ్చంపల్లి ద్వారా తమిళనాడు తరలిస్తాం అంటున్నారని, దాంతో మనకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తాను మట్టి పనికైనా మన ఊరి వాడిగా ఉంటానని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి పనిచేసే తనకు అవకాశం కల్పించాలని కోరారు.

ఇందూరు గౌరవం నిలబెడతా

- కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం
- ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి

నిజామాబాద్, ఏప్రిల్24 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల ప్రచార ఊపందుకుంటున్న వేళ నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి దూకుడుగా ముందుకు పోతున్నారు. గెలుపు తనదేనని ధీమాతో ఉన్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ ప్రచారంతో మరింత ఊపు వచ్చింది. సోమవారం జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నిండింది. ప్రజల నుంచి స్పందన లభించింది. ఈ క్రమంలో ఎండ వేడిని ఉక్కబోతను ఏమాత్రం లెక్కచేయక సీఎం కోసం ప్రజలు ఓపికతో ఎదురుచూశారు. పౌరుషం గల రైతులు, కార్యకర్తలున్న ఇందూర్ గడ్డలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలని, పార్లమెంటులో వాణి వినబడాలని జీవన్ రెడ్డి అంటున్నారు. ధర్మపురి అర్వింద్ ఐదేళ్లుగా నిజామాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. పసుపుబోర్డు పేరుకు ప్రకటన వచ్చినా ఒరిగిందేమీ లేదన్నారు. 120 రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని ప్రచారం జరుగుతున్న టైంలో రేవంత్‌రెడ్డి తిరిగి పార్టీని అధికారంలోకి తెచ్చిన మొనగాడని పేర్కొన్నారు. ప్రజల సేవకే ఇక తన జీవితం అంకితం చేశానని జీవన్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో క్రమశిక్షణ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్డీయే ప్రభుత్వంతో మంచి సంబంధాలున్నా ఎంపీగా కవిత పసుపు, చెరకు రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఎంపీగా అర్వింద్ అదే బాటలో నడిచారన్నారు. ఆయన నిర్లక్ష్యంతో పసుపు పంట సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఇప్పుడు బుద్ధిగా ఉంటాను మరో ఛాన్స్ ఇవ్వమని కోరుతున్న ఆయన్ను నమ్మొద్దన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105